www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
26.08.2024
సంపుటి:2 సంచిక:310

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

# గీతలో కృష్ణుడు చెప్పిందే చేస్తున్నాం

## కూల్చివేతలకు భగవద్గీతే ఆదర్శం

- ధర్మం గెలవాలంటే అధర్మం ఓడాలి
- కొంతమంది శ్రీమంతులు చెరువుల్లో ఇండ్లు కట్టుకున్నారు
- ఆక్రమణదారుల భరతం పడతాం
- హైదరాబాద్ ను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది
- అనంత శేష స్థాపనలో ముఖ్యమంత్రి



హైదరాబాద్ లో కొనసాగుతున్న హైడ్రా కూల్చివేతల పరంపరపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శ్రీకృష్ణుడి భగవద్గీత స్ఫూర్తిగానే హైదరాబాద్ లో కూల్చివేతలు చేపడుతున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. అధర్మం ఓడాలంటే యుద్ధం తప్పదని చాటిన కృష్ణుడి మాటలే తనకు స్ఫూర్తి అని రేవంత్ చెప్పారు. హైదరాబాద్ లో కొనసాగుతున్న హైడ్రా కూల్చివేతల పరంపరపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శ్రీకృష్ణుడి భగవద్గీత స్ఫూర్తిగానే హైదరాబాద్ లో కూల్చివేతలు చేపడుతున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. అధర్మం ఓడాలంటే యుద్ధం తప్పదని చాటిన కృష్ణుడి మాటలే తనకు స్ఫూర్తి అని రేవంత్ చెప్పారు. హరేకృష్ణ హెరిటేజ్ టవర్ నిర్వహిస్తున్న అనంత శేష స్థాపనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ లో ప్రస్తుతం హాట్ టాపిక్ అయిన కూల్చివేతలపై మాట్లాడారు. హైదరాబాద్ లో గతంలో ఎన్నో చెరువులు ఉండేవని అన్నారు. చెరువులను చెరబట్టిన వాళ్ల నుంచి విముక్తి చేయాలనుకున్నామని.. ఎంత ఒత్తిడి ఉన్నా కూడా వెనక్కి తగ్గకుండా అక్రమ నిర్మాణాలు కూలగొడుతున్నామని చెప్పారు. కొంత మంది శ్రీమంతులు చెరువులు ఆక్రమించి భవనాలు కట్టుకున్నారని అన్నారు. వారి కారణంగా హైదరాబాద్ లో జనజీవనానికి ఇబ్బంది కలుగుతోందని చెప్పారు.నగరంలో చెరువులు, కుంటలు, నాలాలను ఆక్రమించి ప్రకృతి సంపదను విధ్వంసం చేస్తే ప్రకృతి మన మీద కక్ష కడుతుందని అన్నారు. గతంలో చెన్నైలో వచ్చిన వరదలు.. వయనాడ్ లో విలయాలు అందుకు నిదర్శనం అని అన్నారు. అక్రమ నిర్మాణాలు చేసిన వ్యక్తులు ప్రభుత్వాన్ని ప్రభావితం చేసే స్థాయిలో ఉండవచ్చని..

..మిగతా 3 లో



### అమ్మాయిలను టచ్ చేయాలంటే

# వణికిపోవాలి

- మహిళల రక్షణ కోసం కఠినమైన చట్టాలు
- ఇప్పుడున్న చట్టాలను మెరుగుపరుస్తాం
- కోల్‌కతా ఘటన నేపథ్యంలో స్పందించిన ప్రధాని
- అమ్మాయిల జోలికి రావడం క్షమించరాని నేరం
- ప్రధాని నరేంద్రమోడీ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

మహిళలపై నేరాలకు పాల్పడే వారిని విడిచి పెట్టబోమని హెచ్చరించారు. మహారాష్ట్రలోని లఖ్‌పతి దీదీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన మోదీ.. మహిళల రక్షణ కోసం చట్టాలను మరింత పటిష్ఠపరుస్తున్నామని చెప్పారు. కోల్‌కతా వైద్య విద్యార్థిని హత్యాచారం, బద్లాపుర్ పాఠశాలలో లైంగిక వేధింపుల ఘటనలపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు కొనసాగుతున్న వేళ ప్రధానమంత్రి ఇలా స్పందించారు.

"2014 వరకు స్వయం సహాయక సంఘాల ద్వారా రూ.25వేల కోట్ల కంటే తక్కువే ఇచ్చారు. కానీ, గత పదేళ్లలో రూ.9లక్షల కోట్లు ఇచ్చాం. లఖ్‌పతి దీదీ కార్యక్రమం కేవలం మహిళల ఆదాయాన్ని పెంచడమే కాకుండా భవిష్యత్ తరాలను శక్తివంతం చేసేందుకు ఉద్దేశించింది" అని మోదీ పేర్కొన్నారు. 4.3లక్షల స్వయంసహాయక సంఘాల్లోని 48లక్షల మంది లబ్ధిదారుల కోసం రూ.2500కోట్ల నిధులను ప్రధాన మంత్రి విడుదల చేశారు.

ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపుదిద్దుకోవడంలో మహిళలది కీలక పాత్ర అని మోదీ వెల్లడించారు. కుటుంబ శ్రేయస్సు కోసం మహిళగా ఎంతో తోడ్పాటును అందించినా వారికి తగిన సహాయం లభించదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లోనే మహిళల శ్రేయస్సు కోసం తమ ప్రభుత్వం ఏటా ప్రయత్నాలు చేస్తోందని, ఈ క్రమంలో 3 కోట్ల మంది సోదరీమణులను లక్షాధికారులను చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చామన్నారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల్లో పనిచేసే వారి వార్షిక ఆదాయం రూ.లక్ష దాటుతుందన్నారు. 21వ శతాబ్దంలో భారత్‌లో ఎన్నో జరుగుతున్నాయని, ఇది అభివృద్ధి చెందిన

> "మహిళల భద్రత ఎంతో ముఖ్యమైనది. మహిళలపై నేరాలు క్షమించరానివని ప్రతి రాష్ట్రానికి చెబుతున్నా. నేరస్థులు ఎవ్వరైనా సరే.. వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా శిక్షించేందుకు చట్టాలను మరింత పటిష్ఠపరుస్తున్నాం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

..మిగతా 3 లో



## 2036 లో తెలంగాణలో ఒలంపిక్స్

- గ్రామీణ ప్రాంతాల్లో మెరికల్లాంటి క్రీడాకారులను వెలికితీస్తున్నాం
- రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం
- హైదరాబాద్ మారథాన్ లో సీఎం రేవంత్ రెడ్డి

..మిగతా 2 లో

# హైడ్రా పెద్ద డ్రామా

- రుణమాఫీని పక్కదారి పట్టించేందుకే..
- నిత్యం ఏదో సంచలనం చేయడమే రేవంత్ పని
- కాంగ్రెస్ నేతల కట్టడాలు కూల్చగలరా?
- బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

..మిగతా 2 లో

# రాష్ట్రం సమస్యల్లో ఉంటే ఢిల్లీ టూర్లా?

- రేవంత్ రెడ్డికి పాలనపై చిత్తశుద్ధి లేదు
- హైడ్రా అంతా ఓ నాటకం..
- డెంగ్యూతో జనం పిట్టల్లా రాలుతున్నారు
- హెల్త్ ఎమర్జెన్సీ పరిస్థితి ఉంది
- మాజీ మంత్రి హరీశ్ రావు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ప్రతి ఇంట్లో ఒకరు జ్వరంతో బాధపడుతున్నారని, పిట్టల్లాగా ప్రజలు చనిపోతుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రాష్ట్రంలో డెంగ్యూ కేసులు 36 శాతం పెరిగాయన్నారు. డెంగ్యూ కేసులపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క సమీక్ష కూడా చేయలేదని చెప్పారు. ప్రభుత్వ దవాఖానల్లో మందులు లేవున్నారు. ప్రజారోగ్యం కంటే ఏదైనా ముఖ్యమైనది ఉన్నదా అని ప్రశ్నించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, పైలట్ రోహిత్ రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ పరిస్థితి ఉందని చెప్పారు. డెంగ్యూపై సమీక్ష చేయకుండా.. విపక్షాలపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డైవర్షన్ రాజకీయాలకు రేవంత్ సర్కార్ తెరలేపిందన్నారు. హైడ్రా పేరుతో రాష్ట్రంలో హైడ్రామా నడుస్తున్నదని ఆరోపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఇంబ్బంది పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చీమకు కూడా హాని చేయని కుటుంబం పల్లా రాజేశ్వర్‌రెడ్డిదన్నారు. నోటీసులు ఇచ్చిన తర్వాత తప్పుంటే కూలగొట్టాలన్నారు. రాజకీయంగా పల్లాను ఎదుర్కోలేక ఆర్థికంగా దెబ్బ కొట్టాలని చూస్తున్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో పల్లా భూములు లేవని ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు నివేదికలు ఇచ్చాయి. జిల్లా కలెక్టర్ కూడా ఎన్‌వోసీ జారీచేశారు. హెచ్ఎండీఏ అనుమతితోనే కాలేజీ నిర్మాణం చేశారు. రికార్డులు పరిశీలించిన తర్వాత చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ ప్రేరిత విషయాల్లో అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించవద్దని చెప్పారు. విద్యా సంస్థలు, దవాఖానలపై రాజకీయ కక్షలు ఎందుకని ప్రశ్నించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై అక్రమంగా ఆరు కేసులు పెట్టారన్నారు. రాష్ట్రంలోని అన్ని ఇంజినీరింగ్ కాలేజీలకు సీట్లు పెంచారు. కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కాలేజీలకు మాత్రం సీట్లు తగ్గించారని

..మిగతా 3 లో



## నెక్లెస్‌రోడ్ ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంది

### దాన్ని కూడా కూల్చేస్తారా?

- జీహెచ్‌ఎంసీ ఆఫీసు కూడా నీటికుంటలో ఉంది
- గోల్కొండలో కూడా గోల్ఫ్ కోర్టు బఫర్ జోన్ లోనే..
- ఐఏఎస్, ఐపీఎస్ లు అక్కడ గోల్ఫ్ ఆడతారు
- వివరాలు ఇవ్వమంటారా? ఫొటోలు పంపించమంటారా?
- హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ

..మిగతా 2 లో



ఎన్ కన్వెన్షన్ ను సందర్శించిన సిపిఐ నేత నారాయణ

## ఎన్ కన్వెన్షన్ కూల్చివేత మంచిదే

- బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి బుస కొట్టి తర్వాత సైలెంట్ అయ్యింది
- సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం
- ఎన్ కన్వెన్షన్ ను సందర్శించిన సీపీఐ నేత నారాయణ

..మిగతా 2 లో

# 43.94 ఎకరాల భూమి స్వాధీనం

- 18 చోట్ల కూల్చివేతలు.. ఎవ్వరినీ టార్గెట్ చేయడం లేదు
- చట్టప్రకారమే చర్యలు.. గతంలో ఇచ్చిన నోటీసుల ఆధారంగానే..
- హైడ్రా కమిషననర్ ఏవీ రంగనాథ్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ప్రభుత్వం అక్రమ నిర్మాణాలు, చెరువులు, ఇతర జలాశయాల స్థలాలు కబ్జా చేసి చేపట్టిన నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతోంది. ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేయడం తెలిసిందే. గత కొన్ని రోజులుగా హైదరాబాద్, జీహెచ్ఎంసీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో శనివారం నాడు టాలీవుడ్ స్టార్ హీరో అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి హైడ్రా సిబ్బంది నేలమట్టం చేయడం వివాదాస్పదమైంది.


**ఇప్పటివరకూ మొత్తం 18 చోట్ల కూల్చివేతలు, ఎవరివంటే!**

చెరువులు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై తెలంగాణ ప్రభుత్వానికి హైడ్రా రిపోర్ట్ సమర్పించింది. ఇప్పటివరకూ మొత్తం 18 చోట్ల కూల్చివేతలు జరిపినట్లు హైడ్రా తమ నివేదికలో పేర్కొంది. 43.94 ఎకరాల కబ్జా భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుందని తెలిపారు. కూల్చిన కట్టడాలలో పల్లంరాజు, నటుడు నాగార్జున, సునీల్‌రెడ్డికి చెందిన నిర్మాణాలు ఉన్నాయని హైడ్రా కమిషన్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. వారితో పాటు కావేరీ సీడ్స్ యజమాని భాస్కరావు, చింతల్ బీఆర్ఎస్ నేత రత్నాకర్‌రాజు, ప్రొ కబడ్డీ యజమాని అనుపమకు చెందిన కట్టడాలను కూల్చివేసినట్లు తమ రిపోర్ట్ లో హైడ్రా పేర్కొంది. బంజారాహిల్స్, బీజేఆర్‌నగర్,

..మిగతా 3 లో

## న్యాయస్థానం తీర్పునకు కట్టుబడి ఉంటా

- ఎన్ కన్వెన్షన్ స్థలం పట్టా కలిగిన డాక్యుమెంటెడ్ భూమి
- ఒక్క సెంట్ భూమి కూడా ఆక్రమించలేదు
- పుకార్లు, అవాస్తవాలు నమ్మకండి
- హీరో నాగార్జున



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఎన్ కన్వెన్షన్‌కు సంబంధించి వస్తున్న వార్తల్లో వాస్తవాల కంటే ఊహాగానాలే ఎక్కువగా వినిపిస్తున్నాయని నటుడు అక్కినేని నాగార్జున అన్నారు. ఎన్ కన్వెన్షన్‌ను నిర్మించిన స్థలం పట్టా కలిగిన డాక్యుమెంటెడ్ భూమి అని స్పష్టం చేశారు. ఒక్క సెంట్ భూమి కూడా ఆక్రమించింది కాదని తెలిపారు. తుమ్మిడికుంట చెరువు ఆక్రమణకు గురికాలేదని స్పెషల్ కోర్టు, ఏపీ లాండ్ గ్రాబింగ్ యాక్ట్ 24 ఫిబ్రవరి 2014న ఒక ఆర్డర్

..మిగతా 2 లో



# షాబాద్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 22 సంవత్సరాల తర్వాత కలుసుకున్న బాల్య మిత్రులు
- చదువు చెప్పిన గురువులకు పూలతో ఘన స్వాగతం
- మా నుండి అక్షరజ్ఞానం పొందిన మా విద్యార్థులు ఎంతో గొప్పగా ఎదగాలి
- కలకాలం మీ స్నేహం కలిసుండాలి కొనసాగాలి

**విశాలభారతి,చేవెళ్ల:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలో ఆదివారం 20012002 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల షాబాద్ లో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.22 సంవత్సరంలో తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకరినొకరు పరిచయలు చేసుకున్నారు.ఏదో ఒక విధంగా ప్రాణాలు కోల్పోయిన కొంతమంది మిత్రులకు మౌనం పాటించి నివాళులర్పించారు.ఉపాధ్యాయులు విద్యార్థులు స్కూల్ టైం లో జరిగినవని నెమరేసుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి దండు శ్వేత పూర్వ విద్యార్థిని మాట్లాడుతూ.... ఉపాధ్యాయుల ఒక్కొక్కరి గురించి వాళ్ళు చెప్పిన సబ్జెక్టులపై క్లుప్తంగా వివరించారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ....తొలి ఉపాధ్యాయులు మీ మాతృమూర్తి అని మీ తల్లిదండ్రులను మీ అత్తమామలను గౌరవించాలని సూచించారు.మీరందరూ మమ్మల్ని గుర్తుకు పెట్టుకుని ఈ సమావేశానికి ఆహ్వానించినందుకు అభినందనలు తెలిపారు.మా నుండి అక్షరజ్ఞానం పొందిన మీరందరూ మీ పిల్లలను కూడా గొప్ప గొప్ప చదువులను చదివించాలని మీరందరూ ఆయురారోగ్యాలతోనే సుఖ సంతోషాలతో ఉండి కలకాలం మీ స్నేహం కలిసి కొనసాగాలని మీరంతా గొప్ప పేరు సంపాదించుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులంతా కలిసి ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాలు చేశారు.





# అంగరంగా వైభవంగా పోచమ్మ బోనాలు

- తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతికి బోనాల పండుగ ప్రతీక
- అమ్మవారికి ఒడిబియ్యం, బోనాలు సమర్పించిన మహిళలు
- ఆకట్టుకున్న శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు
- తెలంగాణ రాష్ట్ర సంస్కృతీ సంప్రదాయాల గుబాళింపు బోనాలు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**
తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతికి బోనాల పండుగ ప్రతీక. ప్రకృతితో మమేకమై జీవించే వ్యవసాయ ఆధారిత సమాజ సాంప్రదాయ సామూహిక తాత్వికత, బోనాల పండుగ సందర్భంగా యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల జాతర భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా జరిగింది. బోనాల కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మూడేడ్ల వెంకట్ రెడ్డి హాజరై పాల్గొని ఊరేగింపులో శివసత్తుల విన్యాసాలు ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించారు. ఈ తెల్లవారుజామున అమ్మవారికి ఆలయ అర్చకులు అభిషేకం నిర్వహించి.. తొలి బోనం సమర్పించారు. డప్పుచప్పుళ్ల మధ్య పోతరాజుల విన్యాసాలు, పూనకంతో శివ సత్తుల నృత్యాలతో వీది వీది తిరుగుతూ ఊరేగించారు. పోతరాజుల విన్యాసాల మధ్య యువకుల కేరింతలతో బోనాల జాతర అంగరంగ వైభవంగా జరిగింది. సంప్రదాయబద్ధంగా ముస్తాబైన మహిళలు నెత్తిన బోనాలతో బాజభజంత్రీల మధ్య ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవార్లకు బోనం నైవేద్యంగా సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురిపించి పంటలు బాగా పండించేలా చూడాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మహిళలు తెలిపారు. అంటువ్యాధుల బారి నుంచి ప్రజలను కాపాడు తల్లీ అంటూ పోచమ్మను భక్తి శ్రద్ధలతో కొలిచారు.ఈ కార్యక్రమంలో కాలే యాదయ్య, బండి అలెగ్జాండర్, గుండె రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# దళితుల అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలి

- ఎన్నికల్లో ఇచ్చిన హామీని పట్టించుకోని ముఖ్యమంత్రి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య

**బోడుప్పల్ ,విశాలభారతి:** అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య ఆధ్వర్యంలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించే కార్యక్రమం 288 ఆదివారాలుగా బోడుప్పల్లో విజయవంతంగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ దళిత గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చిన భూములను రెగ్యులరైజ్ చేస్తామని డిక్లరేషన్ ఇచ్చింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు పూర్తయిన ప్రభుత్వం నుండి దళితుల అసైన్డ్ భూముల రెగ్యులరైజేషన్ గురించి ఎలాంటి ఉలుకు పలుకు లేదని తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని దళితులకు నాటి ప్రభుత్వాలు ఇచ్చిన భూములను రెగ్యులరైజ్ చేసి పట్టాలు అందించాలని నత్తి మైసయ్య డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, చిల్ల అంజయ్య, ఏ రాజేష్ తదితరుల పాల్గొన్నారు.

# 2036 లో తెలంగాణలో ఒలంపిక్స్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గ్రామీణ స్థాయిలో మెరికల్లాంటి క్రీడాకారులను తయారు చేయడానికి ప్రత్యేక విధానాలను అమలు చేస్తోన్నామని చెప్పారు. గ్రామీణ స్థాయిలో క్రీడారంగానికి అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ ఉదయం హైదరాబాద్ మారథాన్‌లో పాల్గొన్నారు. ఎన్ఎండీసీ, హైదరాబాద్ రన్నర్స్ జాయింట్‌గా ఈ ఈవెంట్‌ను నిర్వహించాయి. దీనికి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న లక్షలాదిమంది క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటోన్నామని అన్నారు. ఇందులో భాగంగా తెలంగాణలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీ నెలకొల్పబోతోన్నామని, వచ్చే విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు సైతం చేపడతామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ఖేల్ ఇండియా, జాతీయ క్రీడోత్సవాలను తెలంగాణలో నిర్వహించడానికి తాము సంసిద్ధంగా ఉన్నామని అన్నారు. వాటితో పాటు 2036 నాటికి ఒలింపిక్స్‌ను నిర్వహించే అవకాశాన్ని తెలంగాణకు ఇవ్వాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు రేవంత్ రెడ్డి. తమ వద్ద క్రీడోత్సవాలను చేపట్టడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు చాలినన్ని అవకాశాలు ఉన్నాయని గుర్తు చేశారు. 2036 నాటి ఒలింపిక్స్‌ను భారత్‌లో జరపాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచనలు చేస్తోన్నారని, ఆ అవకాశం ఒలింపిక్స్ నిర్వహణకు హైదరాబాద్‌ను ఎంపిక చేయాలని అన్నారు. ఒలింపిక్స్ గేమ్స్ నిర్వహించడానికి అవసరమైన ఇన్‌ఫ్రా.. హైదరాబాద్‌లో ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో దేశంలో నిర్వహించబోయే ఎలాంటి క్రీడోత్సవాలయినప్పటికీ వాటిని హైదరాబాద్‌కు కేటాయించాలని చెప్పారు. ఒక్క పొరపాటు కూడా చేయకుండా వాటిని విజయవంతం చేస్తామని హామీ ఇచ్చారు.



# ఎన్ కన్వెన్షన్ కూల్చివేత మంచిదే

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
అక్రమ నిర్మాణాలు కూల్చివేత మంచిదే అక్రమంగా నిర్మించిన కట్టాలు సీఎం రేవంత్ రెడ్డి కూల్చేయడం మంచి పరిణామమని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ వ్యాఖ్యానించారు.ఆ ప్రాంతాన్ని పరిశీలించేందుకు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ నేతృత్వంలో ఆ పార్టీ నేతలతో కలిసి ఆదివారం సందర్శించారు.తుమ్మిడి కుంట చెరువు చుట్టూ జరిగిన ఆక్రమణలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందని నారాయణ అన్నారు.ఎవరు అక్రమ కట్టడాలు చేపట్టినా కూల్చేయాల్సిందేనని చెప్పారు. నాగార్జున బిగ్ బాస్ కే బాస్, నాగార్జున మంచి పాపులర్ నటుడని,కానీ ఆయనకు కక్కుర్తి ఎందుకని ప్రశ్నించారు. చెరువును అక్రమించినట్లు స్పష్టంగా కనిపిస్తున్న అక్రమించలేదంటూ సినిమా డైలాగులు కొడుతూ బుకయింపు మాటలు మాట్లాడుతున్నారని నారాయణ మండిపడ్డారు. అందుకు నాగార్జున క్షమాపణలు చెప్పాలన్నారు. అంతేకాదు ఎన్ కన్వెన్షన్‌ను అక్రమంగా కట్టి ఇన్నాళ్ళు అనుభవించినందుకు ప్రభుత్వానికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డిలు కూడా కబ్జాలకు పాల్పడి, పతివ్రతల్ల మాట్లాడుతున్నారని మండిపడ్డారు.పేదలు గజం స్థలం ఆక్రమిస్తేనే నానా రాదంతం చేసే అధికారులు పెద్ద ఎత్తున ఆక్రమణలు జరిగినట్లు తెలిసి గత పాలకులు లాభంలకు లొంగిపోయి చేష్టలుడికి చూశారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదు రేవంత్ రెడ్డి సర్కార్ ఎవరిని వదిలిపెట్ట వద్దన్నారు. చెరువులు,నాలాలు కబ్జలైతే ఊర్లు మునిగిపోతాయన్నారు. ఇది ఆరంభ శూరత్వంలా కాకుండా ఎక్కడ కబ్జా జరిగినా ఖాళీ చేయించాలని ప్రభుత్వాన్ని కోరారు.
రోజురోజుకు వాటర్ లెవల్ పెరుగుతూ బస్తీలు, కాలనీలో నివాసముంటున్న పేదలుకువర్షా కాలంలో ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు.నోటరీ ద్వారా స్థలాలను అమ్మి,మధ్య తరగతి పేదవారికి అంటగట్టి పెద్దలు కోట్లు కొల్లగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమ్యూనిస్టు పార్టీ పేదలకు సపోర్ట్ అండగా ఉంటుందన్నారు.పెద్దలు కబ్జాలు చేసినా, దొంగ పట్టాలు పొందినా వారి ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు.

**రాజకీయ కక్షసాదింపు అవసరం లేదు.**

ఒకే పార్టీ, ఒకే వర్గం మీద కక్ష సాధింపు మంచిది కాదన్నారు. చెరువుకు నాలాలు ఎవరు ఆక్రమించినా వారిపై హైడ్రా కూల్చివేతలు చేపట్టాలన్నారు. ఈ కూల్చివేతలు ఇలాగే కొనసాగాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం దృష్టి మరల్చకుండా దీన్ని కొనసాగించాలన్నారు. అలాగే నగరంలో చాలా చోట్ల ఎంఐఎం వారి కబ్జల బాగోతం బయటపడింది, ఎవరిని ఉపేక్షించకుండా తొలగించాలని హైడ్రా అధికారలను కోరారు. దీంతో పాటు సంభందిత అధికారులు ఎవరు పర్మిషన్ ఇచ్చారో వారిపై కూడా చర్యలు తీసుకోవాలని,అలాంటి వారిని కూడా ఉపేక్షించద్దని తెలిపారు. సీపీఐ మొదటి నుండి భూ సమస్యలపై పోరాటం చేస్తూనే ఉందని, భవిష్యత్తులో పేదల పక్షాన పోరాటాలు చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

# హైడ్రా పెద్ద డ్రామా

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



రుణమాఫీ అంశాన్ని పక్కదారి పట్టించేందుకే హైడ్రా పేరుతో సీఎం రేవంత్ రెడ్డి హైడ్రామా చేస్తున్నారని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై హైడ్రా కేసు పెట్టినప్పుడు ఎందుకు అరెస్ట్ చేయలేదని ఆయన ప్రశ్నించారు. నిత్యం ఏదో ఒక సంచలనం చేయడమే రేవంత్ రెడ్డి పని అని విమర్శించారు. కాంగ్రెస్ నేతల అక్రమ కట్టడాలను కూల్చివేస్తే మంచిదని, వాటిని కూల్చివేయగలరా? అని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. సీఎం రేవంత్ సోదరుడితోపాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై అక్రమ నిర్మాణాల ఆరోపణలున్నాయని చెప్పారు. సెలబ్రిటీల నిర్మాణాలు కూల్చివేసి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. రుణమాఫీ అంశాన్ని పక్కదోవ పట్టించేందుకే హైడ్రాతో హైప్ చేస్తున్నారని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో కబ్జా అయిన భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు, కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కూడా హైడ్రా పేరుతో రేవంత్ సర్కారు కొత్త డ్రామా చేస్తుందని విమర్శించిందని విషయం తెలిసిందే. కూల్చివేతల్లో ఎవరికీ మినహాయింపు ఉండకూడదన్నారు. అక్రమ నిర్మాణాలన్నింటినీ కూల్చివేయాలన్నారు. అయితే, రాజకీయ కక్ష సాధింపులకు వాడుకోవద్దని హితవు పలికారు. ఎన్కన్వెన్షన్‌తో పాటు కావేరి సీడ్స్ యజమాని భాస్కరరావుకు చెందిన నిర్మాణం, అలాగే ప్రొ కబడ్డీ యజమాని అనుపమకు చెందిన భవనం, మంథని బీజేపీ నేత సునీల్ రెడ్డికి చెందిన నిర్మాణం, బహదూర్‌పురా ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ నిర్మాణం, ఎంఐఎం ఎమ్మెల్సీ మహ్మద్ మీర్జా భవనం, నందగిరి హిల్స్‌లో ఎమ్మెల్యే దానం మద్దతుదారుడి నిర్మాణం, చింతల్ బీఆర్ఎస్ నేత రత్నాకరం సాయిరాజు షెడ్డు కూల్చినట్లు నివేదిక సమర్పించింది.



# విద్యార్థులు ఆటలు,సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలి

- ఐపిఎస్ ఎన్.రాజశేఖర్
- ఘనంగా ఓయూ సైన్స్ కళాశాల యనివాల్ డే వేడుకలు

**సికింద్రాబాద్,విశాలభారతి:** విద్యార్థులు సాంస్కృతిక పోటీల్లో విధిగా పాల్గొనాలని ఐపీఎస్ ,సీపీఐటి డైరెక్టర్ ,డీఐజీ ఎన్. రాజశేఖరా కోరారు. విద్యార్థులు విద్యతో పాటుగా సాంస్కృత కార్యక్రమాల్లో పాల్గొంటూ సరైన ఫిట్నెస్ కోసం విధిగా తమకు నచ్చిన క్రీడల్లో పాల్గొని సంపూర్ణ ఆరోగ్యంతో జీవితంలో రాణించాలని డిఐజి డైరెక్టర్ సిడిటిఐ హైదరాబాద్ ఐపీఎస్ ఎన్ రాజశేఖరా అన్నారు. శనివారం రాత్రి ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ యాన్యువల్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు నిత్యం సమాజంలో జరుగుతున్న అంశాల పట్ల అవగాహన ఉండాలంటే దినపత్రికలు , పుస్తకాలు , జాతీయ స్థాయి అంశాల పైన పట్టు కలిగి ఉండటం మంచిదని , కరెంట్ అఫైర్స్ పై విజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్టర్ ప్రొఫెసర్ పప్పుల. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఓయూలో సీటు సంపాదించడం అంటే జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదిగినట్లే అని ఆయన సూచించారు. సైన్స్ కళాశాల అందిస్తున్న ఉన్నత విద్యా పరిశోధనలు ఎన లేనివి అంటు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిలిట్స్ హైదరాబాద్ డాక్టర్ తార సత్యవతి ఓయూ యూజీసీ డీన్ ప్రొఫెసర్ గడ్డం మల్లేష్ , సైన్స్ డీన్ ప్రొఫెసర్ డి. కరుణాసాగర్ , కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బోయిల్ల. వీరయ్య అధ్యక్షత వహించారు. వైస్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. చిన్నారెడ్డి కంట్రోలర్ ప్రొఫెసర్ ఎం. రాములు తో పాటుగా విద్యార్థులు అధ్యాపకులు ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు. అంతకుముందు బాలికలకు రంగోలి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు

# నెక్లెస్‌రోడ్ ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంది దాన్ని కూడా కూల్చేస్తారా?

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కూల్చివేతలపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ హాట్ కామెంట్స్ చేశారు. కొన్ని ప్రభుత్వ కార్యాలయ భవనాలను ఎఫ్‌టీఎల్‌లో కట్టారని, వాటిని కూడా కూల్చేస్తారా అని హైడ్రాను ప్రశ్నించారు. నెక్లెస్‌రోడ్ కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని.. దాన్ని కూడా తొలగిస్తారా అని నిలదీశారు. జీహెచ్ఎంసీ కార్యాలయం దగ్గర నీటికుంట ఉండేది.. మరి జీహెచ్ఎంసీ కార్యాలయం పరిస్థితేంటని అడిగారు. చాలా చోట్ల ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్), బఫర్ జోన్ల పరిధిలో నిర్మాణాలు ఉన్నాయని అసదుద్దీన్ ఒవైసీ గుర్తు చేశారు. "గోల్కొండలో కూడా గోల్ఫ్ కోర్టు ఉంది. ఆ గోల్ఫ్ కోర్టులో ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు గోల్ఫ్ ఆడతారు. అక్కడికి వెళ్లి చూడండి.. లేదంటే ఫోటోలు కావాలంటే నేను ఇస్తా. ఎఫ్‌టీఎల్ సమస్యపై హైదరాబాద్ నగర మేయర్‌ని కలిసి చెప్పాను. ఏ నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటారో చూడాల"ని అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా చెరువులను ఆక్రమించి కట్టిన నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. ప్రముఖ హీరో అక్కినేని నాగార్జునకు చెందిన ఫంక్షన్ హాల్ ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను శనివారం కూల్చివేసింది. తుమ్మిడికుంట చెరువును ఆక్రమించి నిర్మించారన్న ఆరోపణలతో హైడ్రా ఈ చర్య తీసుకుంది. దీనిపై దీంతో హీరో నాగార్జున స్పందిస్తూ తప్పుడు సమాచారంతోనే ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను కూల్చివేశారని, దీనిపై న్యాయపోరాటం చేస్తానని అన్నారు.

**చిత్రపురి కాలనీలో 225 విల్లాలకు నోటీసులు**

మణికొండ చిత్రపురి కాలనీలో 225 విల్లాలకు అధికారుల నోటీసులు జారీ చేశారు. జీవో 658కి విరుద్ధంగా ROW హౌస్‌ల నిర్మాణాలు చేపట్టారని, జీ+1కు అనుమతులు పొంది జీ+2 నిర్మాణాలు కట్టారని నోటీసుల్లో పేర్కొన్నారు. 15 రోజుల్లో నోటీసులకు రిప్లై ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు. కాగా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన 7 విల్లాలను మునిసిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పటికే కూలగొట్టారు.

# న్యాయస్థానం తీర్పునకు కట్టుబడి ఉంటా

మొదటిపేజీ తరువాయి

ద్వారా జడ్జిమెంట్ ఇవ్వటం జరిగిందని నాగార్జున వివరించారు. ప్రస్తుతం నిర్మాణం చట్టబద్ధతపై నిర్ణయాధికారం కోసం హైకోర్టుని ఆశ్రయించామని, న్యాయస్థానం తీర్పునకు తాను కట్టుబడి ఉంటానని అభిమానులు, శ్రేయోభిలాషులకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. అప్పటి వరకు ఊహాగానాలు, ఎలాంటి పుకార్లు, అవాస్తవాలు నమ్మవద్దని సవినయంగా అభ్యర్థిస్తున్నానని తెలిపారు. నటుడు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా శనివారం కూల్చేసిన విషయం తెలిసిందే. దీనిపై అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు స్పందించారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కూడా ఈ కూల్చివేతలపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. ఈ మేరకు ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై సమగ్ర వివరణ ఇచ్చారు. తుమ్మిడికుంట చెరువులోని ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలోని ఆక్రమణలను హైడ్రా, జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్, ఇరిగినేషన్, రెవెన్యూ శాఖ అధికారులు తొలగించినట్లు పేర్కొన్నారు. తొలగించిన అనేక నిర్మాణాల్లో అనధికారిక నిర్మాణంగా ఉన్న ఎన్ కన్వెన్షన్ ఒకటని రంగనాథ్ తెలిపారు. 2014లో హెచ్ఎండీఏ తుమ్మిడికుంట చెరువు పూర్తి స్థాయి నీటి మట్టం, బఫర్ జోన్లకు సంబంధించి ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చిందని, 2016లో తుది నోటీఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. 2014లో ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేశాక ఎన్ కన్వెన్షన్ యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. ఎఫ్టీఎల్ నిర్ధారణకు సంబంధించి చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించాలని హైకోర్టు ఎన్ కన్వెన్షన్ను ఆదేశించిందని, ఆ ప్రకారం ఎన్ కన్వెన్షన్ యాజమాన్యం సమక్షంలోనే ఎఫ్టీఎల్ సర్వే జరిగినట్లు తెలిపారు. ఆ సర్వే నివేదికపై 2017లో ఎన్ కన్వెన్షన్ మియాపూర్ అదనపు జిల్లా కోర్టును ఆశ్రయించిందని, ఆ కేసు కోర్టులో పెండింగ్లో ఉందే తప్ప ఎలాంటి స్టే ఇవ్వలేదన్నారు.

# వర్ధమానుకోట వాసికి ఓయూ డాక్టరేట్

**సికింద్రాబాద్, విశాలభారతి:** అర్వపల్లి మండలం , వర్ధమనుకోట గ్రామానికి చెందిన మట్టిపెల్లి చక్రయ్య (లెట్ ) కొమురమ్మ దంపతుల కుమారుడైన మట్టిపెల్లి రామచంద్రు కి ప్రొఫెసర్ చెన్న కృష్ణ రెడ్డి పర్యవేక్షణలో " హీట్ అండ్ మాస్ ట్రాన్సఫర్ అనాలసిస్ ఆఫ్ ఎం.ఎచ్.డి నాన్ న్యూటోనియన్ నానో ఫ్లూయిడ్స్ ఫ్లో విత్ గైరోటాక్టిక్ మైక్రో ఆర్గానిసమ్స్ ఇన్ ఎ పోరస్ మీడియం ఓవర్ డిఫరెంట్ జామెట్రీస్ " అనే అంశంపై పరిశోధనలు చేసి గ్రంథాన్ని సమర్పించినందుకుగాను ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డును ప్రకటించింది. రామచంద్రు తన గ్రామంలోనే పదో తరగతి వరకు పూర్తి చేసి ఉన్నత విద్యను అభ్యసించాలన్న పట్టుదలతో ఇంటర్ ,డిగ్రీ పూర్తి చేసి ఎమ్మెస్సీ, బీఎడ్ ఓయూలో ఉత్తమ ర్యాంక్ సాధించి పూర్తి చేయడం చేశారు. విద్యాభ్యాసం చేస్తూనే తెలంగాణ వస్తె మన జీవితాలు మారతాయి తెలంగాణ నిర్మాణం మా హక్కు అంటూ తెలంగాణ ఉద్యమంలో పలు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూనే జైలు గోడల మధ్య బతికి,లాఠీ దెబ్బలు సైతం లెక్కచేయకుండా తెలంగాణ సాధన ఉద్యమాల్లో పాల్గొన్నారు. విద్యాభ్యాసం పూర్తయ్యాక బోధన మీద ఉన్న మక్కువతో మహాత్మ గాంధీ యూనివర్సిటీ లో కాంటాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ గణిత శాస్త్రం మీద ఉన్న ఆసక్తి , కొత్త ఆవిష్కరణలు చేయాలన్న తపనతో పీహెచ్డీలో జాయిన్ అయ్యి ఉత్తమ జర్నల్స్ లలో పరిశోధనలు ప్రచురితం చేసి ఉస్మానియా యూనివర్సిటీ కి థీసిస్ సమర్పించినందుకుగాను ఓయూ డాక్టరేట్ పట్టా అవార్డు ప్రకటించింది. 100 యేండ్ల చరిత్ర కలిగిన ప్రతిష్ఠాత్మక ఉస్మానియా యూనివర్సిటీ నుండి పట్టా అందుకోవడం పట్ల ప్రొఫెసర్లు ,మిత్రులు, కుటుంబ సభ్యులు , గ్రామస్తులు రామచంద్ర ను అభినందించారు.

# 43.94 ఎకరాల భూమి స్వాధీనం

మొదటిపేజీ తరువాయి



గాజులరామారం, లోటస్‌పాండ్, మన్సూరాబాద్, అమీర్‌పేట్ ఏరియాలలో అక్రమ కట్టడాలు కూల్చేసినట్లు హైడ్రా ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది.

చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నాం: రంగనాథ్

ప్రభుత్వం గతంలో అక్రమ నిర్మాణాలకు సంబంధించి నోటీసులు ఇచ్చిందని, వాటిపై తాము చర్యలు తీసుకుంటున్నట్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. పలువురు ప్రముఖులకు సంబంధించిన కట్టడాలను కూల్చివేయడం, అవి కూడా కాంగ్రెసేతర నేతలవి మాత్రమే అని జరుగుతున్న ప్రచారంపై ఐపీఎస్ రంగనాథ్ స్పందించారు. హైడ్రా ఏర్పాటుకు ముందువరకు జీహెచ్ఎంసీ అధికారులు, హెచ్ఎండీఏ సంబంధిత అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యల్లో భాగంగా నోటీసులు ఇవ్వగా, వాటిపై తాము తదుపరి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

హైడ్రా ఎవరినీ లక్ష్యంగా చేసుకుని కూల్చివేతలు చేపట్టడం లేదని, అధికారులు ఇచ్చిన నోటీసుల ప్రస్తుత స్టేటస్ తెలుసుకుని చట్ట ప్రకారం వాటిపై చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలు ఎవరు చేసినా, చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని.. అందులో చిన్నాపెద్దా, ప్రముఖులు, సామాన్యులు అంటూ తమకు ఏ వ్యత్యాసం ఉండదని క్లారిటీ ఇచ్చారు. ఇప్పటివరకూ 18 చోట్ల కూల్చివేతలు జరపగా, అందులో ప్రముఖుల కట్టడాలు ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వానికి హైడ్రా నివేదిక సమర్పించింది.

# రాష్ట్రం సమస్యల్లో ఉంటే ఢిల్లీ టూర్లా?

మొదటిపేజీ తరువాయి



వెల్లడించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాజకీయంగా కక్ష సాధించడం మంచిదికాదన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఉద్యమ నాయకుడని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో నిక్కచ్చిగా నిజాయితీగా పని చేసినటువంటి నాయకుడు. ఉద్యమంలో పోరాటం చేసి ఎన్నో కేసులు అయ్యి అరెస్టు అయ్యాడు. ఆనాడు ప్రభుత్వంలోనైనా, ప్రతిపక్షంలోనైనా ప్రజల పక్షాన ఒక నిబద్ధత కలిగిన నిజాయితీ గలిగిన ప్రజా ప్రతినిధిగా ఒక కార్యకర్తగా, ఒక ఉద్యమ నాయకుడిగా పనిచేశారు. కొంతమంది ఎమ్మెల్యేలను టార్గెట్ పెట్టుకొని కండువా కప్పుకోండి లేకపోతే మిమ్మల్ని ఇబ్బంది పెడతాం, మీ మీద అక్రమ కేసులు పెడతాం, మీ ఆస్తులు కూల్చేస్తాం అనే ధోరణితో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తున్నది. పఠాన్ చేరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మీద అక్రమ మైనింగ్ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టారు. రూ.300 కోట్ల ఫైన్ కట్టాలి అని నోటిసులు ఇచ్చారు. ఇప్పుడు ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరగానే అన్ని మర్చిపోయారు, కేసులు కూడా ఆటకెక్కాయని చెప్పారు.

రుణమాఫీ పేరుతో మంత్రులు రోజుకో మాట మాట్లాడుతున్నారని చెప్పారు. సాంకేతిక కారణాల పేరుతో మంత్రులు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రుణమాఫీపై పెట్టిన గడువలన్నీ జోక్ అయ్యాయని ఎద్దేవాచేశారు. ప్లానింగ్ లేక కుంటిసాకులు చెబుతున్నారని వెల్లడించారు. ఆర్మూర్‌లో రైతులు భారీ ధర్నా చేపట్టారని, తక్షణమే రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అప్పుల విషయంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు. అప్పుల విషయంలో ఒక్కో మంత్రి ఒక్కో రకంగా మాట్లాడుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ఆస్తుల కల్పన చేశామని, అన్ని వర్గాల వారికి సంక్షేమాన్ని అందించామన్నారు. రూ.72 వేల కోట్లు రైతుబంధు ఇచ్చామని తెలిపారు. అప్పుల పేర్లు చెప్పి తప్పించుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. అలవికాని హామీలు ఇచ్చి గత ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారు. ఎనిమిది నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.68 వేల కోట్లు అప్పులు చేసింది. రేవంత్ రెడ్డికి అప్పుల గురించి మాట్లాడే హక్కుందా అని నిలదీశారు. రాష్ట్రం సమస్యల వలయంలో ఉంటే మీరు ఢిల్లీ ప్రయాణాలు చేస్తున్నారు. రాత్రికిరాత్రి వచ్చి ప్రతిపక్షాలపై దాడులు చేస్తామంటే ఊరుకోమని హెచ్చరించారు.

# పిటిఎల్ అధ్యక్షుడు గా డా.సోమేశ్వర్



**సికింద్రాబాద్, విశాలభారతి:** తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ సోమేశ్వర్ బోనకుర్తి ఏకగ్రీవ ఎన్నికైయ్యారు. తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి ప్రతినిధుల సమావేశం ఓయు ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా డాక్టర్ సోమేశ్వర్ బోనకుర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ గోవింద్ కందుల డాక్టర్ నర్సయ్య ఎంపికయ్యారు. ట్రెజరర్ గా డాక్టర్ విష్ణు భూపతి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ వరలక్ష్మి,డాక్టర్ శివ శంకర్ ,డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ పరశురాం,డాక్టర్ ప్రసన్న దొడ్డి,డాక్టర్ రవీందర్,ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం,ఫుల్ వర్క్ లోడ్ ఉన్న పార్ట్ టైం టీచర్లందరినీ అసిస్టెంట్ ఫర్ సేల్ కాంటాక్ట్ గా అప్ గ్రేడ్ చేయాలని, మిగతా పార్ట్ టైం టీచర్లందరికీ కాంగ్రెస్ పార్టీ అభ్యాసం మేనిఫెస్టోలో పేర్కొన్నట్టుగా 12 నెలలు 50 వేల చొప్పున వేతనాలు సాధించడానికి ప్రయత్నం చేస్తామని డా.సోమేశ్వర్ పేర్కొన్నారు.

# లోక్ జనశక్తి పార్టీ అధ్యక్షుడిగా చిరాగ్ పాశ్వాన్

- వచ్చే ఐదేళ్లు అధ్యక్షుడిగా కొనసాగనున్నారు

విశాలభారతి,నేషనల్ బ్యూరో:



లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) అధ్యక్షుడిగా ఆ పార్టీ నేత, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ తిరిగి ఎన్నికయ్యారు. దీంతో వచ్చే ఐదేళ్లు ఆయన పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతారు. రాంచీలో జరిగిన నేషనల్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో చిరాగ్ పాశ్వాన్ తిరిగి పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎల్‌జేపీ (ఆర్వీ) ఆదివారంనాడు ఒక ప్రకటనలో తెలిపింది. లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) జాతీయ అధ్యక్షుడిగా నేషనల్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైన కేంద్ర మంత్రి, హజీపూర్ లోక్‌సభ నియోజకవర్గం ఎంపీ చిరాగ్ పాశ్వాన్‌ను అభినందనలు తెలియజేస్తున్నాం'' అని ఆ ప్రకటన పేర్కొంది. పాశ్వాన్ సమర్ధ నాయకత్వంపై నేషనల్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో పార్టీ పూర్తి విశ్వాసం వ్యక్తం చేసిందని, ఆయన నిర్దేశకత్వంతో పార్టీ కొత్త పుంతలు తొక్కుతుందని బలంగా నమ్ముతోందని తెలిపింది. పార్టీ అధ్యక్షుడిగా తిరిగి తనను ఎన్నుకున్నందుకు కార్యకర్తలు, ఆఫీస్ బేరర్లకు చిరాగ్ పాశ్వాన్ కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి దివంగత రామ్ విలాస్ పాశ్వాన్ విజన్‌కు అనుగుణంగా పార్టీ నిర్మాణానికి కృషి చేస్తానని వాగ్దానం చేశారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ బీజేపీతో పొత్తుతో కానీ, స్వతంత్రంగా గానీ పోటీ చేస్తుందని చెప్పారు.

# గీతలో కృష్ణుడు చెప్పిందే చేస్తున్నాం

మొదటిపేజీ తరువాయి





ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేసినా కూల్చివేస్తామని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. చెరువుల్లో ఫామ్‌హౌస్‌లు కట్టించుకున్న శ్రీమంతుల ఇళ్ల నుంచి వచ్చే డ్రైనేజీ నీరు చెరువుల్లో కలుపుతున్నారని అన్నారు. చెరువులు మన జీవనాధారం, సంస్కృతి అని.. హైదరాబాద్‌ను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రేవంత్‌రెడ్డి చెప్పారు.

**జీవితంలోనే అరుదైన ఛాన్స్**

''జీవితంలో ఎప్పుడో ఒకసారి మాత్రమే ఇలాంటి అరుదైన అవకాశం వస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావడం నా జన్మ సుకృతం.. కాంక్రీట్ జంగిల్ లో ఆధ్యాత్మిక స్ఫూర్తిని అందించేందుకు ఇక్కడ హెరిటేజ్ టవర్ నిర్మిచడం గొప్ప విషయం. ఈ టవర్ 430 అడుగుల ఎత్తు నిర్మితం కావడం రాష్ట్రానికి గర్వకారణం. 36 లేదా 40 నెలల్లో ఈ టవర్ నిర్మాణం పూర్తి అవుతుంది.. అది మళ్లీ మనమే ప్రారంభించుకుంటాం.. ఇది చరిత్రలో నిలిచిపోయే గొప్ప సందర్భం.. వందేళ్ల క్రితమే హైదరాబాద్ ను నిజాం లేక్ సిటీగా అభివృద్ధి చేశారు.. కోట్లాది మంది దాహార్తిని తీర్చే చెరువుల పరిధిలో విలాసాల కోసం కొందరు ఫామ్ హౌస్ లు నిర్మించుకున్నారు. నగరానికి తాగునీరు అందించే గండిపేట్, హిమాయత్ సాగర్ లోకి ఫామ్ హౌస్ ల నుంచి వ్యర్ధజలాలు వదులుతున్నారు. వీటిని ఇలాగే వదిలేస్తే మేము ప్రజా ప్రతినిధులుగా ఉండి వ్యర్ధమే.. అందుకే హైడ్రా ద్వారా... చెరబట్టిన వారి నుంచి చెరువులను విడిపిస్తున్నాం.. కురుక్షేత్ర యుద్ధం సందర్భంలో అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధనల స్ఫూర్తితో.. చెరువుల ఆక్రమనలపై మా ప్రభుత్వం యుద్ధం చేస్తుంది.. ఇది రాజకీయాల కోసం, రాజకీయ కక్షల కోసం చేపట్టిన కార్యక్రమం కాదు.. భవిష్యత్ తరాలు బాగుండాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టాం.. ఎవరు ఎన్ని ఒత్తిడులు తెచ్చినా చెరువుల ఆక్రమణదారుల భరతం పడతాం.. ధర్మాన్ని కాపాడాలన్న శ్రీకృష్ణుడి బోధనల స్ఫూర్తిగా మా ప్రభుత్వం ధర్మంవైపు నిలబడుతుంది.

**విద్య, వైద్యం మా ప్రభుత్వ ప్రాధాన్యతలు..**

ఉస్మానియా, గాంధీ, నిమ్స్, క్యాన్సర్ ఆస్పత్రులల్లో భోజనం అందించేందుకు హరే కృష్ణ ఫౌండేషన్ ను సహకారం కోరుతున్నాం. ఇందుకోసం ప్రభుత్వంవైపు నుంచి మీకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తాం'' అని రేవంత్ రెడ్డి అన్నారు.అనంత శేష స్థాపనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ లో ప్రస్తుతం హాట్ టాపిక్ అయిన కూల్చివేతలపై మాట్లాడారు. హైదరాబాద్ లో గతంలో ఎన్నో చెరువులు ఉండేవని అన్నారు. చెరువులను చెరబట్టిన వాళ్ల నుంచి విముక్తి చేయాలనుకున్నామని.. ఎంత ఒత్తిడి ఉన్నా కూడా వెనక్కి తగ్గకుండా అక్రమ నిర్మాణాలు కూలగొడుతున్నామని చెప్పారు. కొంత మంది శ్రీమంతులు చెరువులు ఆక్రమించి భవనాలు కట్టుకున్నారని అన్నారు. వారి కారణంగా హైదరాబాద్ లో జనజీవనానికి ఇబ్బంది కలుగుతోందని చెప్పారు.

నగరంలో చెరువులు, కుంటలు, నాలాలను ఆక్రమించి ప్రకృతి సంపదను విధ్వంసం చేస్తే ప్రకృతి మన మీద కక్ష కడుతుందని అన్నారు. గతంలో చెన్నైలో వచ్చిన వరదలు.. వయనాడ్ లో విలయాలు అందుకు నిదర్శనం అని అన్నారు. అక్రమ నిర్మాణాలు చేసిన వ్యక్తులు ప్రభుత్వాన్ని ప్రభావితం చేసే స్థాయిలో ఉండవచ్చని..

ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేసినా కూల్చివేస్తామని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. చెరువుల్లో ఫామ్‌హౌస్‌లు కట్టించుకున్న శ్రీమంతుల ఇళ్ల నుంచి వచ్చే డ్రైనేజీ నీరు చెరువుల్లో కలుపుతున్నారని అన్నారు. చెరువులు మన జీవనాధారం, సంస్కృతి అని.. హైదరాబాద్‌ను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రేవంత్‌రెడ్డి చెప్పారు. ''జీవితంలో ఎప్పుడో ఒకసారి మాత్రమే ఇలాంటి అరుదైన అవకాశం వస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావడం నా జన్మ సుకృతం.. కాంక్రీట్ జంగిల్ లో ఆధ్యాత్మిక స్ఫూర్తిని అందించేందుకు ఇక్కడ హెరిటేజ్ టవర్ నిర్మిచడం గొప్ప విషయం. ఈ టవర్ 430 అడుగుల ఎత్తు నిర్మితం కావడం రాష్ట్రానికి గర్వకారణం. 36లేదా 40 నెలల్లో ఈ టవర్ నిర్మాణం పూర్తి అవుతుంది.. అది మళ్లీ మనమే ప్రారంభించుకుంటాం.. ఇది చరిత్రలో నిలిచిపోయే గొప్ప సందర్భం.. వందేళ్ల క్రితమే హైదరాబాద్ ను నిజాం లేక్ సిటీగా అభివృద్ధి చేశారు..కోట్లాది మంది దాహార్తిని తీర్చే చెరువుల పరిధిలో విలాసాల కోసం కొందరు ఫామ్ హౌస్ లు నిర్మించుకున్నారు.

నగరానికి తాగునీరు అందించే గండిపేట్, హిమాయత్ సాగర్ లోకి ఫామ్ హౌస్ ల నుంచి వ్యర్ధజలాలు వదులుతున్నారు. వీటిని ఇలాగే వదిలేస్తే మేము ప్రజా ప్రతినిధులుగా ఉండి వ్యర్ధమే.. అందుకే హైడ్రా ద్వారా... చెరబట్టిన వారి నుంచి చెరువులను విడిపిస్తున్నాం.. కురుక్షేత్ర యుద్ధం సందర్భంలో అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధనల స్ఫూర్తితో.. చెరువుల ఆక్రమనలపై మా ప్రభుత్వం యుద్ధం చేస్తుంది.. ఇది రాజకీయాల కోసం, రాజకీయ కక్షల కోసం చేపట్టిన కార్యక్రమం కాదు.. భవిష్యత్ తరాలు బాగుండాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టాం.. ఎవరు ఎన్ని ఒత్తిడులు తెచ్చినా చెరువుల ఆక్రమణదారుల భరతం పడతాం.. ధర్మాన్ని కాపాడాలన్న శ్రీకృష్ణుడి బోధనల స్ఫూర్తిగా మా ప్రభుత్వం ధర్మంవైపు నిలబడుతుంది. ఉస్మానియా, గాంధీ, నిమ్స్, క్యాన్సర్ ఆస్పత్రులల్లో భోజనం అందించేందుకు హరే కృష్ణ ఫౌండేషన్ ను సహకారం కోరుతున్నాం. ఇందుకోసం ప్రభుత్వంవైపు నుంచి మీకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తాం'' అని రేవంత్ రెడ్డి అన్నారు.



# అమ్మాయిలను టచ్ చేయాలంటూ వణికిపోవాలి

మొదటిపేజీ తరువాయి

భారత్‌కు పునాది పడుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ లేని ఫ్యామిలీ నుంచి యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.

**యువత రాజకీయాల్లోకి రావాలి**

రాజకీయ నేపథ్యం లేని లక్ష మంది యువతను ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని మోదీ పిలుపు నిచ్చారు. ఈ ఏడాది ఎర్రకోట నుంచి యువతకు రాజకీయాల్లోకి రావాలని ఆహ్వానించానని ప్రధాని మోదీ అన్నారు. తన ప్రకటనపై భారీ స్పందన వచ్చిందని, దీన్నిబట్టి మన యువత పెద్ద సంఖ్యలోనే రాజకీయాల్లోకి రావడానికి సిద్ధంగా ఉన్నారో అర్థమవుతుందన్నారు. వారు సరైన అవకాశం, సరైన మార్గదర్శకత్వం కోసం చూస్తున్నారని మోదీ పేర్కొన్నారు.

**అభివృద్ధి చెందిన భారతే లక్ష్యం**

స్వాతంత్ర్య పోరాట సమయంలో కూడా రాజకీయ నేపథ్యం లేని అనేక మంది, సమాజంలోని అన్ని వర్గాల వారు ముందుకు వచ్చారని మోదీ అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం వారు తమను తాము త్యాగం చేసుకున్నారు. అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్యాన్ని సాధించేందుకు ఈరోజు మనకు మరోసారి అదే స్ఫూర్తి కావాలని మోదీ సూచించారు. 'ఈ ప్రచారానికి తప్పకుండా సహకరించాలని యువతకు నేను చెబుతాను. రాజకీయాలతో సంబంధం లేని యువత రాజకీయాల్లోకి వస్తే ప్రజాస్వామ్యం బలపడుతుంది' అని మోదీ అన్నారు.

**జాతీయ అంతరిక్ష దినోత్సవం గురించి మోదీ ఏం అన్నారంటే ?**

జాతీయ అంతరిక్ష దినోత్సవం, చంద్రయాన్3 గురించి కూడా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 21వ శతాబ్దపు భారతదేశంలో చాలా విషయాలు జరుగుతున్నాయని, ఇది అభివృద్ధి చెందిన భారతదేశానికి పునాదిని బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. ఈ ఆగస్టు 23వ తేదీనే మనమందరం మొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకున్నాం. గత సంవత్సరం ఈ రోజునే చంద్రయాన్3 చంద్రుని దక్షిణ భాగంలో శివశక్తి బిందువు వద్ద విజయవంతంగా ల్యాండ్ అయింది. ప్రపంచంలోనే ఈ ఘనత సాధించిన తొలి దేశంగా భారత్ నిలిచిందన్నారు.

ఈ సందర్భంగా వివిధ స్పేస్ స్టార్టప్‌లలో పనిచేస్తున్న పలువురు యువ పారిశ్రామికవేత్తలతో మోదీ మాట్లాడి వారి కృషిని ప్రశంసించారు. దేశంలో పెరుగుతున్న అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను ఆయన ప్రశంసించారు. అంతరిక్ష రంగంలో వివిధ సంస్కరణల వల్ల దేశంలోని యువత ఎంతో ప్రయోజనం పొందారని ప్రధాని అన్నారు.

**'మన్ కీ బాత్' గురించి..**

రేడియోలో ప్రసారమవుతున్న ఈ కార్యక్రమంలో ఇది 113వ ఎపిసోడ్. అంతకుముందు జూలై 28న 'మన్ కీ బాత్' 112వ ఎడిషన్ ప్రసారమైంది. అనంతరం పారిస్ ఒలింపిక్స్, మ్యాథ్స్ ఒలింపియాడ్, టైగర్ డే, అడవుల పరిరక్షణ, స్వాతంత్ర్య దినోత్సవం వంటి అంశాలపై ప్రధాని మోదీ ప్రసంగించారు. 22 భారతీయ భాషలు, 29 మాండలికాలతో పాటు, మన్ కీ బాత్ 11 విదేశీ భాషలలో కూడా ప్రసారం చేయబడుతుంది. వీటిలో ఫ్రెంచ్, చైనీస్, ఇండోనేషియన్, టిబెటన్, బర్మీస్, బలూచి, అరబిక్, పష్టు, పర్షియన్, దారి, స్వాహిలి ఉన్నాయి. 'మన్ కీ బాత్' ఆల్ ఇండియా రేడియో 500 కంటే ఎక్కువ స్టేషన్ల ద్వారా ప్రసారం అవుతుంది. 'మన్ కీ బాత్' మొదటి కార్యక్రమం 3 అక్టోబర్ 2014న ప్రసారం అయింది.



# మణికొండలో 225 విల్లాలకు నోటీసులు

- జీవో నంబర్ 658 కు విరుద్ధంగా నిర్మాణాలు
- విల్లాలకు అడ్డదారిలో అనుమతులు

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

హైదరాబాద్‌లోని మణికొండ చిత్రపరి కాలనీలో నిర్మించిన 225 విల్లాలకు అధికారులు నోటీసులు ఇచ్చారు. నిర్మాణ అనుమతులు లేవంటూ మణికొండ మున్సిపల్ కమిషనర్ నోటీసులు ఇవ్వడం ఇప్పుడు సంచలనంగా మారింది. జీవో నంబర్ 658 కు విరుద్ధంగా 225 నిర్మాణాలు చేపట్టినట్లు అధికారులు గుర్తించారు. ఈ విల్లాలకు సంబంధించి.. గత సొసైటీ పాలకవర్గం అడ్డదారిలో అనుమతులు పొందినట్టు అధికారులు గుర్తించారు. కేవలం జీ +1 అనుమతులు పొంది.. జీ+2 నిర్మాణాలు చేపట్టారు. 15 రోజుల్లో నోటీసులకు రిప్లై ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ స్పష్టం చేశారు. అయితే.. బిల్డర్ అడ్డదారిలో అనుమతి తీసుకొని విల్లాలు నిర్మించి అమ్మేసి సొమ్ము చేసుకున్నాడు. అతనికి డబ్బులు చెల్లించి.. కొనుగోలు చేసిన వారు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరం, పరిసర ప్రాంతాల్లో హైడ్రా చర్యలు హాట్ టాపిక్‌గా మారాయి. అక్రమంగా కట్టడాలు చేపట్టిన వారిని హైడ్రా హడలెత్తిస్తోంది. శనివారం హైదరాబాద్‌లో టాలీవుడ్ హీరో నాగార్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా నేలమట్టం చేసింది. హైటెక్ సిటీ రోడ్డులో ఉన్న తుమ్మిడి చెరువులో మూడున్నర ఎకరాల స్థలం కబ్జా చేసి.. ఎన్ కన్వెన్షన్ నిర్మించారు. దీనిపై వచ్చిన ఫిర్యాదుతో హైడ్రా అధికారులు విచారణ జరిపి చర్యలు చేపట్టారు. తుమ్మిడి చెరువును పూడ్చివేసి ఎన్ కన్వెన్షన్ నిర్మించినట్టుగా గుర్తించారు. మొత్తం 10 ఎకరాల్లో ఎన్ కన్వెన్షన్ నిర్మాణం జరిగింది. అందులో మూడున్నర ఎకరాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంది. 1.12 ఎకరాలు ఎఫ్‌టీఎల్‌లో.. 2 ఎకరాలు బఫర్ జోన్‌లో ఉందని అధికారులు చెబుతున్నారు. ఇది కేవలం నాగార్జున ఒక్కరిదే కాదు. ఎన్ కన్వెన్షన్‌లో హీరో అక్కినేని నాగార్జున, నల్లా ప్రీతంరెడ్డి భాగస్వాములుగా ఉన్నారు. నాగార్జున ఎన్ కన్వెన్షన్ అక్రమ నిర్మాణం అని.. ఈ నెల 21న సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లేఖ రాశారు. ఆ లేఖలోని అంశాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ హైడ్రాను ఆదేశించారు. దీంతో కోమటిరెడ్డి లేఖపై హైడ్రా కమిషనర్ విచారణ జరిపారు. తుమ్మిడి కుంట చెరువులో ఎఫ్‌టీఎల్‌లో ఎన్ కన్వెన్షన్ నిర్మించినట్లు మంత్రి లేఖలో వివరించారు. శాటిలైట్ ఫోటోలతో సహా ఇతర ఆధారాలను హైడ్రాకు ఇచ్చారు. కోమటిరెడ్డి లేఖపై విచారణ జరిపిన హైడ్రా.. కూల్చివేతకు రంగం సిద్ధం చేసి నేలమట్టం చేసింది.

# పేదల జోలికొస్తే ఊరుకోం

- బడాబాబుల అక్రమ నిర్మాణాలు కూల్చండి
- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

ఎల్బీనగర్ విశాలభారతి:




అక్రమంగా కట్టుకున్న పెద్దల కట్టడాలు కూల్చడం సంతోషమేనని, కానీ పేదల ఇండ్ల జోలికొచ్చి ఇబ్బంది పెడితే మాత్రం చూస్తూ ఊరుకోమని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చ రించారు. చెరువు కన్నతల్లిలాంటిదని, కానీ ఇప్పుడు ఆ చెరువులే డ్రైనేజీకి అడ్డాలుగా మారాయని అన్నారు. ఇవాళ ఎల్బీనగర్లో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్లో చెరువులు మాయం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలకు సోయి ఉంటే నదులు, చెరువుల పక్కన ఉన్న పట్టా భూములు సేకరించి నష్ట పరిహారం చెల్లించి ఉంటే ఈరోజు ఈ ఆక్రమణలు జరిగి ఉండేవి కావని అన్నారు.




# వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

**ఆర్మూర్, విశాల భారతి** సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తెలిపారు. ఆదివారం నందిపేట్ మండలం ఐలాపూర్ సూర్య ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేసిన ఉచిత యోగ ఆరోగ్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజల సౌకర్యార్థం కోసం ఏర్పాటు చేసిన సంస్థను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ,యువత వ్యక్తిగత పరిశుభ్రత పాటించి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ శిబిరంలో 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ,ఉచితంగా మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాస్ప శ్యామ్, మధు, ప్రశాంత్, సూర్య ఆరోగ్య సంస్థ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కండీషన్స్ లేని " కావాలి

- తెల్లరేషన్‌కార్డు నిబంధన ఎత్తివేయాలి
- సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**సూర్యాపేట, విశాల భారతి** రైతు రుణమాఫీ రాజకీయ రంగు పులుముకుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఆరోపించారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహా రెడ్డి భవన్ లో జరిగిన సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి హరీశ్‌రావు మధ్య సవాళ్లు ప్రతిసవాళ్లుగా మారిందన్నారు. రైతులకు ఎవరి రాజీనామాలతో అవసరం లేదన్నారు. ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేస్తే చాలని, తెల్లరేషన్‌కార్డు నిబంధన ఎత్తివేయాలని, రూ.2 లక్షల పైనున్న మొత్తాన్ని చెల్లించకుండానే మాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఇపొలిటికల్ మైలేజ్ కోసం అధికార, ప్రధాన ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ అయినట్లు ప్రకటించి సీఎం పచ్చి అబద్ధాలు ఆడారని తెలిపారు. దీనికి ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రకటనలే నిదర్శనమన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చారని, పార్లమెంట్ ఎన్నికలప్పుడు సీఎం ఏ జిల్లాకు పోతే అక్కడి దేవుళ్ల సాక్షిగా ప్రమాణం చేశారని గుర్తు చేశారు. చాలెంజ్‌లు పూర్తయ్యాయి తప్ప రుణమాఫీ కాలేదని విమర్శించారు. ఆగష్టు 15 నాటికి మాఫీ పూర్తి చేస్తామని ప్రకటించిన మాట నిలబెట్టుకున్నట్టు చూపేందు కోసం మూడు విడతలుగా కొద్దిమందికే రూ.2లక్షల రుణమాఫీ చేశారని తెలిపారు. రూ.31 కోట్ల రుణాల మాఫీకి క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఇప్పటి వరకు రూ.22వేల కోట్లు మాఫీ అయినట్లు సీఎం అబద్ధపు ప్రకటన చేశారని ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి ఇప్పటి వరకు రూ.7,500 కోట్లు మాత్రమే జమైనట్లు ప్రకటన చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఎస్ఎల్బీసీ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 45 లక్షల




మంది రైతులున్నారని, వీరికి రూ.49వేల కోట్లు మాఫీ చేయాలని తెలిపారు. కానీ ప్రభుత్వం రూ.31వేల కోట్లు మాత్రమే తేల్చిందన్నారు. కానీ అది కూడా పూర్తి చేయలేదన్నారు. రాష్ట్రంలోని 40 బ్యాంకుల్లో 5,742 బ్రాంచీల్లో 41,78,892 మంది రైతులు అప్పులు తీసుకున్నారని తెలిపారు. మాఫీ పూర్తిస్థాయిలో కాకపోవడానికి ప్రభుత్వం 31 రకాల సమస్యలు అడ్డువచ్చినట్లు సాకు చెబుతోందన్నారు. వీటిలో ప్రధాన సమస్య తెల్ల రేషన్‌కార్డని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా నిజాయితీగా మాఫీ చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 40 శాతం మందికే రుణమాఫీ చేశారన్నారు. 29న సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అన్ని తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ ధర్నాకు రుణమాఫీ కానీ రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# నియోజకవర్గంలో బీజేపీ అత్యధిక సభ్యత్వాలు చేయాలి

- సంకినేని వెంకటేశ్వరరావు

**సూర్యాపేట, విశాలభారతి** సూర్యాపేట నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అత్యధిక సభ్యత్వాలు చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ సూర్యాపేట పట్టణం, సూర్యాపేట మండల సభ్యత్వ నమోదు కార్యక్రమ వర్క్ షాప్ ను పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ సెప్టెంబర్ మొదటివారం నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. భారతీయ జనతా పార్టీ నాయకులు అందరూ సమన్వయంతో పనిచేసి సూర్యాపేట నియోజకవర్గంలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు చేయాలన్నారు. 100 సభ్యత్వాలు చేసిన వారికే క్రియాశీల సభ్యత్వం వస్తుందని, క్రియాశీలక సభ్యత్వం వచ్చిన వారికే మండల, జిల్లా స్థాయిలో పదవులు వస్తాయని కాబట్టి ప్రతి ఒక్కరూ ప్రతి పోలింగ్ బూత్ లో సభ్యత్వాలు చేయాలన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణ బిజెపి సభ్యత్వ ఇన్చార్జిలుగా రంగినేని లక్ష్మణరావు, గోగుల రమేష్, సలిగంటి శ్రీనివాస్, నూకల శైలేందర్ ను నియమించడం జరిగింది. సూర్యాపేట మండల సభ్యత్వ ఇన్చార్జిలుగా ఉప్పు శ్రీనివాస్, జ్యోతుల యుగేందర్, పలస వెంకన్న, రవిలను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎం.డి అబీద్, జిల్లా సీనియర్ నాయకులు వెన్న చంద్రారెడ్డి, మండల అధ్యక్షులు వెన్న శశిధర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయితగాని జానయ్య గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆరూరి శివ తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

- నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**వనపర్తి, విశాల భారతి::** నియోజకవర్గంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని నూతన వధూవరులను దీవించారు. వివాహ బంధము జీవితంలో చాలా ముఖ్యమైన ఘట్టమని, పరస్పర సమన్వయంతో నడుచుకొని జీవితం కొనసాగించాలని ఇతరులకు ఆదర్శ దంపతులుగా ఉండాలని ఆకాంక్షించారు. ఇంతకుముందు తాజ్ మండి హోటల్ ను ప్రారంభించి అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నని ఎప్పుడు వృధా చేయకుండా నాణ్యత విలువలతో కొనసాగించాలని, నాన్నతో ఉన్నప్పుడే లాభాలు వస్తాయని నిర్వాహకులకు సూచించారు. వివాహ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతి రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఆయనను మర్యాద పూర్వం కలిసి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలే బలం.. బీజేపీ నా బలగం

- మండల బూత్ స్థాయి నుంచి వర్క్ షాపులు నిర్వహించాలి
- ప్రతి బూతుకు 200 సభ్యత్వాలు తగ్గొద్దు
- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి

**వనపర్తి, విశాల భారతి::** ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు గల బిజెపి పార్టీకి కార్యకర్తలే బలం.. బిజెపి పార్టీ నా బలగం అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి అన్నారు. ఆదివారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. జిల్లా మండల బూత్ స్థాయి నుంచి మోర్చాలు ఆగష్టు 30 వరకు వర్క్ షాపులు నిర్వహించి జిల్లాస్థాయిలో ఐదుగురు, మండల స్థాయిలో ముగ్గురు,శక్తి కేంద్రం లో ఇద్దరు కన్వీనర్లను నియమించి సభ్యత్వ నమోదు పై క్షేత్రస్థాయి వరకు అవగాహన కల్పించాలని ప్రతి బూత్ లో 200 కు తగ్గకుండా సభ్యత్వాలు చేయించాలని వనపర్తి అసెంబ్లీలో 294 బూత్ లకు గాను 48 వేలు లక్ష్యంగా పనిచేయాలని తాజాగా జరిగిన పార్లమెంటు ఎన్నికలలో వనపర్తి అసెంబ్లీలో 63 వేల ఓట్లు వచ్చాయని అందులో 75% తగ్గకుండా 48 వేల సభ్యత్వాలు చేయించి రాష్ట్ర పార్టీకి పంపించాలని సూచించారు. సభ్యత్వాలను నాలుగు రకాల ఫార్మాట్ లలో మొదటిది ఓటరు ఫోన్ తో మిస్డ్ కాల్స్, రెండు నమో యాప్, మూడు ఫోన్ లేని ఓటర్లకు ఫిజికల్ ఫామ్ ఫిలప్, నాలుగు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా సభ్యత్వం పొందవచ్చునని అందరూ కూడా ఆన్లైన్లోనే సభ్యత్వాలు పూర్తి చేయాలని అన్నారు. సెప్టెంబర్ 1న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభమై 25వ తేదీ వరకు మొదటి దశ పూర్తవుతుందని, అక్టోబర్ 115 వరకు చివరి దశ పూర్తవుతుందని 2013 నుంచి ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తల బలం కలిగిన పార్టీగా బీజేపీ చరిత్ర సృష్టించిందని కార్యకర్తల బలంతోనే మూడవ పర్యాయం నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యారని దేశంలో ఏ రాజకీయ పార్టీకి సాధ్యం కాని కార్యకర్తల బలం బిజెపికి ఉన్నదని మరొకమారు సభ్యత్వ నమోదు 2024 కార్యక్రమం ద్వారా మన రికార్డును మనమే తిరగరాయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, రాష్ట్ర నాయకులు బి శ్రీశైలం, చిత్తారి ప్రభాకర్, పి అలివేలమ్మ, కదిరే మధు, కే మాధవరెడ్డి, సుమిత్రమ్మ, ఏ.సీతారాములు, ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లో చేరిన జాగిర్యాల్ గ్రామస్తులు

**బాల్కొండ, విశాల భారతి** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం జాగిర్యాల్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఆదివారం జాగిర్యాల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మానస, విగ్నేష్, శేఖర్,రాజా గౌడ్, రాజేందర్,రాజన్న, మొహమ్మద్ తో పాటు 150 మంది బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ఆకర్షితులై, నియోజకవర్గం అభివృద్ధిలో ముత్యాల సునీల్ కుమార్ బాటలో నడవడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు చేరినవారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొదిరే స్వామి,సత్య నారాయణ,చిన్నారెడ్డి,పల్లే శేఖర్, గంగాధర్, రాజేశ్వర్, శివనాయక్, రత్నం, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**సూర్యాపేట, విశాల భారతి** చత్తీస్ ఘడ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో మాదిరిగా ప్రత్యేక రాష్ట్ర ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి వారికి పెన్షన్ తో పాటు ఉచిత కార్పొరేట్ వైద్యం, ప్రయాణ సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సామ అంజిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మానిఫెస్టోలో ప్రకటించినట్లుగా మలిదశ తెలంగాన ఉద్యమకారులకు 250గజాల్లో ఇల్లు కట్టించి ఇవ్వాలన్నారు. అలాగే రాష్ట్రం కోసం ప్రాణాలను త్యాగం చేసిన 1400ల మంది అమరవీరుల కుటుంబాలకు రూ 20లక్షల ఎక్స్ గ్రేషియాను చెల్లించి వారి కుటుంబాలకు భరోసా కల్పించాలన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష చేసి పలు తీర్మాణాలు రూపొందించారు. అనంతరం మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా కొండేటి సుధాకర్, జిల్లా కార్యదర్శిగా అమృనాయక్, జిల్లా ఉపాధ్యక్షులుగా ఎస్.కె.సయ్యద్, జిల్లా కోశాధికారిగా కట్టోజు గోపి, తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులుగా సంకేపల్లి రఘునందన్ రెడ్డి, కార్యదర్శిగా పేరం మల్లయ్య, ఉపాధ్యక్షులుగా మేడబోయిన గంగయ్య, హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులుగా శిల్ప శ్రీనివాస్, కార్యదర్శిగా సయ్యద్ హుస్సేన్, ఉపాధ్యక్షులుగా వాసా కరుణాకర్లను వియమిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సామ అంజిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడి సైదులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడమర్తి లింగయ్య, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.కె.యూసుఫ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోరి శైలేందర్ లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు కుసుమ సిద్దారెడ్డి, కోతి మాధవి, మధుసూదన్రెడ్డి, దయాకర్, మాతంగి విజయ్, భారీఖాన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.





# బొల్లోనిపల్లెలో ఘనంగా పోచమ్మ బోనాలు

- అమ్మవారికి ప్రత్యేక పూజలు


**చిగురుమామిడి, విశాల భారతి:** చల్లగా చూడో పోచమ్మ తల్లో అంటూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె గ్రామ పరిధిలోని బొల్లోనిపల్లెలో ఆదివారం పోచమ్మ తల్లికి పెద్ద ఎత్తున బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లోనిపల్లెలోని ప్రతి గడప నుండి మహిళలు బోనం ఎత్తుకొని డప్పు చప్పుళ్ళు శివ సత్తుల పూనకాల మధ్య దాదాపు 2కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని,గొడ్డు గోదా సల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. తాజా మాజీ వార్డ్ మెంబర్ గట్టు సంపత్ మాట్లాడుతూ బొల్లోనిపల్లెలో పోచమ్మ తల్లి ఆలయం లేకపోవడంతో 2కిలోమీటర్ల దూరం వచ్చి అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఇబ్బందిగా ఉందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్,అధికారులు,రాబోయే ప్రజా ప్రతినిధులు తమ పల్లెపై ప్రత్యేక దృష్టి సారించి తమకు పోచమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించేందుకు నిధులు కేటాయించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం తీసుకోవాలంటే 3కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాల్సి వస్తుందని, మంత్రి పొన్నం ప్రభాకర్,తహసీల్దార్ తమ సమస్యను దృష్టిలో ఉంచుకొని తమకు తమ పల్లెలోనే రేషన్ బియ్యం పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని వారు అధికారులు కోరుతున్నారు. దాదాపు 50కుటుంబాలు రేషన్ బియ్యం కోసం గాగిరెడ్డిపల్లెకు వెళ్లాల్సి వస్తుందని,రోడ్డు మార్గం సరిగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాజామాజీ వార్డ్ నెంబర్ గట్టు సంపత్, బొల్లి రాజు, బొల్లి నాగరాజు, రాజయ్య, వెంకటయ్య, రాజేశం, మల్లేశం,బాలయ్య, బైరి వెంకటస్వామి,ఎంద్ర భూమయ్య, పెండ్యాల రాజిరెడ్డి, రాంరెడ్డి తదితరులు ఉన్నారు.



# సురవరం ప్రతాప్ రెడ్డి గొప్ప వైతాళికుడు

- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయనకు నివాళులు

**వనపర్తి, విశాల భారతి::** ఆర్థిక, రాజకీయ అసమానతలు పోవాలని అలుపెరుగని పోరాటలు చేసిన గొప్ప వైతాళికుడు సురవరం ప్రతాప్ రెడ్డి అని ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి అన్నారు. ఆదివారం సురవరం ప్రతాపరెడ్డి 71వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన ఉన్న సురవరం ప్రతాప్ రెడ్డి పార్కులో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వనపర్తికి మొట్టమొదటి ఎమ్మెల్యేగా 1952లో ఎన్నిక కావడం ఈ నియోజకవర్గానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. నిజాం నిరంకు చెప్పాలనలో తెలంగాణ ప్రజానీకాన్ని అణచివేతకు వ్యతిరేకంగా సురవరం ప్రతాపరెడ్డి ప్రజల్లో చైతన్యం చేసేందుకు తెలుగు భాషా సాంస్కృతిక వికాసానికి ఎనలేని కృషిచేసిన మహానుభావుడు సురవరం ప్రతాపరెడ్డి అని కొనియాడారు. గోల్కొండ పత్రిక సంపాదికులుగా ఉంటూ ప్రజలను చైతన్యవంతం చేసేందుకు తన రచనలు, సాహిత్యం ఎంతగానో తోడ్పాటు అందించాయన్నారు. సురవరం ప్రతాపరెడ్డి ఆశయ సాధనలో వనపర్తి ప్రజలు కంకణ బద్ధులై కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, జిల్లా పిసిసి మాజీ అధ్యక్షులు శంకర్ ప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కౌన్సిలర్ బాపన్ పల్లి వెంకటేష్, బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుపై కూలిన చెట్టు

**బాల్కొండ, విశాల భారతి** రోడ్డుకు అడ్డంగా ఓ చెట్టు విరిగిపడింది. రెండు రోజులైనా ఆ చెట్టును తొలగించలేదు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది తలెత్తుతుంది. భీమ్‌గల్ మండల కేంద్రం నుంచి ముచ్కూర్ గ్రామానికి వెళ్లే రోడ్డుమార్గంలో రెండు రోజుల క్రితం ఈదురుగాలుల వానకు రోడ్డు పక్కన ఉన్న చెట్టు రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. దీంతో ఈ మార్గంలో కార్లు,ఆర్టీసీ బస్సులు,స్కూల్ బస్సులు అతికష్టంమీద ముందుకు వెళ్తున్నాయి. ప్రజలు ఇబ్బంది పడుతుంటే అధికారులు తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించి వెంటనే రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించాలని కోరుతున్నారు.

# ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి

- మోర్తాడ్ ఎస్సై విక్రమ్

**బాల్కొండ, విశాల భారతి** మోర్తాడ్ మండలం ధర్మవరం, పాలెం గ్రామాల మధ్య ఉన్న చెక్ డాంపై నుండి వరద నీరు ఎక్కువగా ప్రవహిస్తుంది. ఆ దారిలో వాహనదారులు ఎవరు వెళ్ళకూడదు అని ఎస్సై విక్రమ్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం సాయంత్రం ఆ ప్రాంతాన్ని ఎస్సై సందర్శించారు. ఉదయం చెక్ డాంపై ట్రాలీ ఆటో ఇరుక్కు పోవడంతో స్థానికులు జేసీబీ సహాయంతో సురక్షితంగా బయటకు తెచ్చారు. అనంతరం ఎస్సై విక్రమ్ దొంకల్ గ్రామ ప్రజలతో సమావేశమై ద్విచక్ర వాహనదారులు



ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, నంబర్ ప్లేట్ లేకుండా ఎలాంటి వాహనం నడపరాదని సూచించారు.



# చలో హైదరాబాద్ ని విజయవంతం చేయండి

- **ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి**

**పినపాక, విశాలభారతి:** కేజీబీవీ, యు ఆర్ ఎస్, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్ వర్కర్లకు బేసిక్ పే అమలుకై, జీతాల పెంపుదలకై, రిటైర్డ్ అయిన వారికి 5 లక్షల చెల్లింపుకై ఆగస్టు 30 న జరుగు చలో హైదరాబాద్. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి కేజీబీవీ వర్కర్లను కోరారు. ఆదివారం పినపాక, కరకగూడెం కేజీబీవీ స్కూల్ లలో వర్కర్ల తోటి కరపత్రాల ఆవిష్కరణ చేసి, అనంతరం మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ కేజీబీవీ లలో సుమారు 7వేలకు పైగా నాన్ టీచింగ్ వర్కర్లు పనిచేస్తున్నారని, వీరికి కనీస వేతనాలు అమలు కావడం లేదని, పేరు గొప్ప జీవితం దిబ్బగా కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బంది జీవితం మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాలజీవో ప్రకారం 18 వేల నుండి 28 వేల పైగా రూపాయలు కేజీబీవీ సిబ్బందికి చెల్లించాలి, కేంద్ర ప్రభుత్వ జీవో ప్రకారం 21 వేల రూపాయల నుండి 30 వేల రూపాయల వరకు చెల్లించాల్సి ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వ రెసిడెన్షియల్ సంస్థల్లోని వారికి కనీసం 15వేల రూపాయల నుండి ఆ పైన చెల్లిస్తున్నారు. కేజీబీవీల్లో పనిచేస్తున్న వారికి 9,750 నుండి 14,300లు మాత్రమే కేటగిరీల వారిగా చెల్లిస్తున్నారు. ఒకే విద్యా వ్యవస్థలో, సంస్థల్లో పని స్వభావం ఒకటే ఉన్నప్పటికీ, వేతన వ్యత్యాసం ఎందుకు ఉన్నదని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు శెట్టిపెల్లి. నాగేశ్వరరావు, కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బంది సుజాత, విజయలక్ష్మి, సారమ్మ, రమణ, చిట్టెమ్మ, పార్వతి, సుజాత, రజిత , సునీత, నాగమణి, పద్మ, నమిత, అశ్వని, స్వరూప, సుధారాణి, సౌభాగ్య, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ట్రైనీ డాక్టర్ ని చంపిన దోషులను కఠినంగా శిక్షించాలి



**సూర్యాపేట, విశాలభారతి** దేశంలో సంచలనం సృష్టించిన కలకత్తా ట్రైనీ డాక్టర్ మృతికి కారణమైన అసలు దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఐ ఎం ఎ సూర్యాపేట పూర్వ కార్యదర్శి వైద్యులు డాక్టర్ రమేష్ చంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఆదివారం సిఐటియు జిల్లా కమిటీ ఆద్వర్యంలో కలకత్తా ట్రైనీ డాక్టర్ మృతికి కారణమైన అసలు దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎం వీ యన్ భవన్ లో ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు దాటిన భారత దేశంలో మహిళల పై రోజు రోజుకు అత్యాచారాలు, హత్యలు నిత్యం జరుగుతూనే ఉన్నాయని అవేదన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు సుమోటగా కేసు తీసుకునే వరకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఊగిసలాట ఆడిందని అయన విమర్శించారు. దేశం లో వైద్యులకే కాదు, సామాన్యులను మొదలు కోని కవులు, కళాకారులు, అభ్యుదయ రచయితలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మెడికో చదువుతున్న విద్యార్థులకు మెడికల్ కళాశాలలో సరైన రక్షణ లేదనీ, ట్రైనీ డాక్టర్ లకు సరైన విశ్రాంతి రూమ్స్ కూడా ఉండవని అన్నారు. చనిపోయిన ట్రైనీ డాక్టర్ ఎఫ్ ఐ ఆర్ చేయకుండా శవ పరీక్ష చేశారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. తెలంగాణరైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారములోకి వచ్చిన తర్వాత మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. నిర్భయ చట్టం లాంటి ఎన్ని చట్టాలు ఉన్న ఫలితం లేదన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థి సంఘ నాయకులు డాక్టరు పృథ్వి, అజయ్ , సాహెబాజ్ మాట్లాడుతూ ట్రైనీ డాక్టర్ మృతికి నిరసనగా నిరసన కార్యక్రమాన్ని సుప్రీం కోర్టు ఆదేశాను సారం తాత్కాలికంగా వాయిదా వేశామని డాక్టరు కుటుంబానికి న్యాయం జరగక పోతే తిరిగి ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుందన్నారు.
సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. రాములు మాట్లాడుతూ.. బీజేపీ అధికారాన్ని కైవసం చేసుకున్న తర్వాతనే మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మృతి రాలి కుటుంభానికి 5కోట్లు రూపాయలు ఎక్స్ గ్రెషియా ఇవ్వాలని, కుటుంబములో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు అధ్యక్ష వహించగా సీఐటీయూ నాయకులు ఎం,శేఖర్, అంగన్వాడి వర్కర్స్ అండ్ టీచర్స్ యునియన్ జిల్లా కార్యదర్శి బొలిషెట్టి భాస్కరమ్మ, నాయకురాలుమంజుల, వల్లపు దాసుసాయి కుమార్, కోడిఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

- **గ్రామంలోని దేవతలందరికీ ప్రత్యేక పూజలు, బోనాలు**

**దేవరుప్పుల, విశాల భారతి** జనగాం జిల్లా దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామస్తులు ఆదివారం పోచమ్మ, మారమ్మ, బీరప్ప, గంగాదేవి, పోలేరమ్మ, పాపమ్మలకు గ్రామదేవతలు అందరికీ ప్రత్యేక పూజలు చేసి, బోనాలు సమర్పించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల తో గ్రామంలోని దేవతలందరి దేవస్థానాలకు వెళ్లారు. ఊరంతా వెళ్లడంతో గుడి ప్రాంగణం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. పిల్లాపాపలు చల్లంగా ఉండి వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు గ్రామ ప్రజలంతా కోరుకొని పూజలు నిర్వహించారు.




# ఎస్ బీఐ బ్యాంకులో మంటలు

- **షార్ట్ సర్క్యూట్ తో కాలి బూడిదైనా రెండు కంప్యూటర్లు**
- **సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది**

**తొర్రూరు, విశాలభారతి:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బిఐ) బ్యాంక్ లో రెండు కంప్యూటర్లలో సర్క్యూట్ వలన స్వల్ప మంటలు చెలరేగి బ్యాంక్ మొత్తం పొగతో కమ్ముకుపోయిన సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది. బ్యాంక్ సిబ్బంది తెలిపిన కథనం ప్రకారం ఆదివారం బ్యాంక్ కు సెలవు కాబట్టి బ్యాంక్ సిబ్బంది,బ్యాంక్ కు కావలసిన పనులు చేస్తుండగా పైన ప్రస్తుతం బ్యాంక్ లో ఒక్క కంప్యూటర్ లో చిన్నగా పొగ రావడం మొదలై, దానితో మరో కంప్యూటర్ లో మంటలు చెలరేగాయి. దీంతో బ్యాంక్ నుండి భారీగా పొగ రావడంతో అప్రమత్తమైన సిబ్బంది పోలీసులను సంప్రదించగా వెంటనే పోలీసులు వచ్చి మంటలు అర్పేశారు.

# గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

- **ధనుంజయ నాయుడు**



నడిగూడెం, విశాలభారతి: తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ హాస్టల్స్, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో అయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులకు ఇస్తున్న మెస్ చార్జీ లను 15 వందల రూపాయల నుండి నాలుగు వేల రూపాయలకు పెంచాలని
పెండింగ్ లో ఉన్న ఫీజు రియాబర్స్మెంట్, స్కాలర్షిప్పులను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలకు పూర్తిస్థాయి ప్రిన్సిపాల్ ను నియమించాలని, సంక్షేమ హాస్టల్స్ గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరారు. ప్రభుత్వ కాలేజీలలో సీట్ల సంఖ్య పెంచాలని, ప్రభుత్వ హాస్టల్స్ గురుకులాలు ఖాళీగా ఉన్న వార్డెన్స్, వర్కర్స్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. బీసీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా మండల స్థాయిలో ఇంటర్వ్యూ నిర్వహించి ఐదు లక్షల మంది లబ్ధిదారులను ఎంపిక చేశారని కానీ ఏ ఒక్కరికి కూడా రుణమిచ్చిన పాపాన పోలేదని, అందువల్ల ఈ ప్రభుత్వమైనా నిరుద్యోగ యువతకు భృతి చెల్లిస్తూ అర్హత కలిగిన వారికి బ్యాంకులతో సంబంధం లేకుండా రుణ సౌకర్యం కల్పించాలన్నారు.




# బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే మున్సిపాలిటీ అభివృద్ధి

**తొర్రూరు, విశాలభారతి:** బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో తొర్రూరు మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి జరిగిందని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి దయాకర్ రావు కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసి మున్సిపాలిటీని అన్ని విధాలు అభివృద్ధి చేశాడని, గత ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులతో మాజీ మంత్రి దయాకర్ రావు పనులకు శంకుస్థాపన చేస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మళ్లీ శంకుస్థాపనలు చేయడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన అమృత్ స్కీంను పనులు ప్రారంభమైతే మళ్లీ కాంగ్రెస్ నాయకులు ప్రారంభించడం సిగ్గుచేటన్నారు.తొర్రూరు మున్సిపాలిటీ సిడిఎఫ్ కింద రూ. 25 లక్షలు మంజూరి అయితే ఆ పనులు ఎక్కడ ప్రారంభం కాలేదని విమర్శించారు. మున్సిపాలిటీలో డెంగ్యూ జ్వరాలు మున్సిపాలిటీలో డెంగ్యూ జ్వరాలతో చనిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమ్మనేని శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, నాయకులు రాయిశెట్టి వెంకన్న,కర్నే నాగరాజు,పేర్ల జంపన్న, భూసాని ఉప్పలయ్య, రమేష్ నాయక్, మణిరాజ్, గుంజి రవి, మాలిక్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ముత్యాలమ్మకు బోనం సమర్పించిన గ్రామస్తులు

**కరకగూడెం, విశాలభారతి:** మండల పరిధిలో ఉన్న చిరుమల్ల గ్రామపంచాయతీలో ఆదివారం నాడు ముత్యాలమ్మ దేవత కోసం బోనం చేశారు. ప్రతి సంవత్సరం బోనాల జాతరను జూలై, ఆగస్టు నెలలో శ్రావణ మాసం జరుపుతారు. ముత్యాలమ్మ వద్దకు డప్పు సప్పులతో సంబరాలు చేస్తూ కోలాహల వాతావరణం ఏర్పరిచారు. గ్రామస్తులు కోళ్లు, మేకలను దేవతకి సమర్పించడానికి తరలివచ్చారు. గ్రామ పెద్దలు ముత్యాలమ్మ దగ్గర మొక్కులు చెల్లిస్తూ, గ్రామం సుభిక్షంగా ఉండాలని పాడిపంటలతో ,సుఖ సంతోషాలతో ఎటువంటి అనారోగ్య సమస్యలు రాకుండా చూడాలని తల్లిని వేడుకున్నారు. ఈ ఉత్సవంలో చిన్న, పెద్ద తేడా లేకుండా గ్రామ ప్రజలందరూ తమ గ్రామ దేవతను దర్శించుకున్నారు. ప్రతి ఒక్కరు బోణం చెల్లించి తమ మొక్కులనునెరవేర్చాలని ఆ తల్లిని వేడుకొన్నారు. కుల మత బేధాలు లేకుండా గ్రామ ప్రజలందరూ, గ్రామ పెద్దలు, యువతీ యువకులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎంపీ అరవింద్ జన్మదిన వేడుకలు



**బాల్కొండ, విశాల భారతి** నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలను బాల్కొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఏర్గట్ల మండల కేంద్రంలోని బిసి బాలుర హాస్టల్ లో విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఎంపీ అరవింద్ కు పిల్లలు అంటే ఇష్టమని వారి మధ్యలో ఆయన జన్మదిన వేడుకలు జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని ఏర్గట్ల మండల అధ్యక్షుడు ఏలేటి నారాయణరెడ్డి అన్నారు. భవిష్యత్తులో ఎంపీ అరవింద్ మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బిజెపి ఏర్గట్ల మండల శాఖ తరుపున మనసారా కోరుకుంటున్నారని తెలిపారు. భీమ్‌గల్ మండలం పూరణిపేట్ గ్రామంలో ఎంపీ అరవింద్ జన్మదినం సందర్భంగా త్రిలింగేశ్వర ఆలయంలో అర్చన చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీనివాస్ రెడ్డి,ఘనాశ్యాం,శేఖర్,భూమేష్,రమేష్, భీమ్‌గల్ మండల అధ్యక్షుడు ముల్గే మైపాల్,పార్థసారథి,హరికృష్ణ,గంగాధర్,మందం గంగాధర్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రావణమాస వేడుకలు

**నడిగూడెం, విశాలభారతి:** శ్రావణమాస వనభోజన మహోత్సవ వేడుకలను వడ్డెర కులస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలోని వడ్డెర కులస్తులు శ్రావణమాసం సందర్భంగా వనభోజన కార్యక్రమ వేడుకలను నిర్వహించుకున్నారు. వేడుకలలో వడ్డెర కులానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తర తరాల నుండి క్రమం తప్పకుండా వనభోజన కార్యక్రమం పాటిస్తున్నా మన్నారు. వనవాసం వలన సకాలంలో వర్షాలు కురవాలని సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయని వారి ప్రగాఢ నమ్మకం గ్రామం సమీపాన ఉన్న శ్రీ గట్టు మైసమ్మ తల్లి దేవస్థానం వద్ద వనవాస కార్యక్రమం ప్రతి సంవత్సరం జరుపుకుంటామన్నారు. అన్నదమ్ములు అక్క చెల్లెలు బంధుమిత్రులు అందరూ ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకుంటూ సహపంక్తి భోజనాలను చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వడ్డెర కుల పెద్దమనిషి దేవరంగుల వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ఘన స్వాగతం

**దేవరుప్పుల, విశాల భారతి** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిరాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు విదేశీ పర్యటన ముగించుకొని ఆదివారం స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా హైద్రాబాద్ లోని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి వారికి ఘనస్వాగతం పలికారు. వారి వెంట పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు హనుమాండ్ల తిరుపతి రెడ్డి, జిల్లా నాయకుడు తోటకూరి పాండు కృష్ణా, ఎస్సిసెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు,మండల నాయకులు భాస్కర్, సంపత్,లోడంగి అశోక్,కొంగరి ఉమేష్,గనుపాక నాగరాజు,పులిగిల్ల అఖిల్ దేవ్,వినోద్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాత్విక్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- **ఎల్ఆర్ఎస్ పై అనుమానాలు నివృత్తి చేసుకునేందుకు ప్రత్యేక కంట్రోల్**

**వనపర్తి, విశాల భారతి::** ఎల్.ఆర్.ఎస్ ద్వారా తమ అక్రమ లే అవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీరించుకునేందుకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ ద్వారా క్రమబద్ధీకరణ ప్రక్రియ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కొనసాగుతుందని తెలిపారు. దీనిపై మరింత సమాచారం పొందేందుకు, అనుమానాలు నివృత్తి చేసుకునేందుకు అన్ని మున్సిపాలిటీల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మున్సిపాలిటీలు వారీగా కంట్రోల్ రూమ్ మెంబర్లు దిగువ ఇవ్వడం జరిగింది. అమర్చింత 9154299598, ఆత్మకూరు 9866815212, కొత్తకోట 8985139585, 8328623325, పెబ్బేరు 7989123842, 7815957073, వనపర్తి 9849986796.



# ఎస్సీ కాలనీలో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

- **స్పందించని విద్యుత్ అధికారులు**

**నడిగూడెం, విశాలభారతి:** మండలంలోని రామాపురం గ్రామం ఎస్సి కాలనీ లో విద్యుత్ స్తంభం ఒక వైపు కు పూర్తిగా ఒరిగిపోయి ప్రమాదకరంగా ఉన్నదని విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అధికారులు స్పందించడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. డ్రైనేజి కాలువ మధ్యలో విద్యుత్ స్తంభం ఉండటం ఆ కాలువలో నిత్యం నీరు పారుతుండటంతో ఏ క్షణంలో విద్యుత్ స్తంభం పడిపోయి ఏం జరుగుతుందో అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైన విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి ఒరిగిన పాత స్తంభంను తొలిగించి కొత్త స్తంభం ఏర్పాటు చేయాలన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో స్తంభాల వరిగి కూలటానికి సిద్ధంగా ఉన్నాయని అలాంటి వాటిని గుర్తించి వెంటనే తొలగించి నూతన స్తంభాలు ఏర్పాటు చేసి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



## దొడ్డి కొమురయ్య జీవితచరిత సినిమాగ మారాలి

**మహబూబాబాద్, విశాలభారతి:** జిల్లాలోని నలంద జూనియర్ కళాశాలలో, మహబూబాబాద్ జిల్లా దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ గుగులోత్ సక్రు గారి అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరులు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య సినీ నిర్మాణ సన్నాహక సమావేశం లో, స్వాతంత్ర్య సమరయోధులు మరియు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడైన అమరులు రాపర్తి యాదగిరి కి నివాళులు అర్పించిన అనంతరం, దొడ్డి కొమురయ్య సినిమా దర్శకులు సేనాపతి మాట్లాడుతూ.. భూమి, కోసం, భుక్తి, కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర, అలాగే సమకాలీన ఉద్యమ వీరుల చరితలు వెలుగులోకి రావాలని, సాయుధ రైతాంగ వీరుల ఆశయ పంథా, ప్రాణ త్యాగ ఘట్టాలు, పటిష్ఠమైన ఉద్యమ నిర్మాణం మరియు తెలంగాణ ప్రజలపై సాగిన రజాకారులు, భూస్వాముల అరాచకాలపై దగాపడ్డ జనం నుంచి మొదలైన ఈ తిరుగుబాటు వాతావరణాన్ని ప్రజల కళ్ళకు కట్టేలా చూపించి, ప్రాణ త్యాగం చేసిన వీరుల ఆశయాలను సజీవ పర్చటమే ఈ సినిమా ఉద్దేశ్యమని, ఈ సినీ నిర్మాణంలో తెలంగాణ లోని ప్రతీ జిల్లా నుంచీ,ప్రతీ కులం నుంచి పదివేల రూపాయల పెట్టుబడితో వెయ్యి మంది సహ నిర్మాతలను స్వచ్ఛందంగా ఎంచుకుని వారి భాగస్వామ్యంతో ఈ సినిమాను విజయవంతంగా తెరకెక్కిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సినీ నిర్మాణ కమిటీ జిల్లా కో చైర్మన్ పప్పుల శ్రీనివాసరావు, కన్వీనర్ మక్కల నాగలక్ష్మి, ఖమ్మం జిల్లా సినీ నిర్మాణ కమిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ రహీం, కో చైర్మన్ పెల్లూరి విజయ్ కుమార్, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు దోలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





## పల్లవి మోడల్ స్కూల్లో ట్రాఫిక్ నిబంధనల అవగాహన సధస్సు

- **నిబంధనలు పాటించకపోతే ప్రమాదాలు**
- **మల్కాజ్గిరి ట్రాఫిక్ ఏసిపి ఎం. శ్రీనివాసరావు,**
- **పాఠశాల ప్రిన్సిపల్ తనూజ.**

**బోడుప్పల్ ,విశాలభారతి:**బోడుప్పల్ పల్లవి మోడల్ స్కూల్ లో శనివారం రోజు జనాభా పెరుగుదల వల్ల మనం ఎదుర్కొంటున్న సమస్యలలో ట్రాఫిక్ సమస్య ఒకటి. ఈ ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోతే మనకు ప్రమాదం వచ్చే అవకాశం చాలా ఎక్కువ. ఈ విషయాన్ని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, పాఠశాల స్కూల్ డ్రైవర్లకు, ప్రైవేట్ వాహనాల డ్రైవర్లకు అవగాహన కలిగించాలనే ఉద్దేశంతో పల్లవి మోడల్ స్కూల్ బోడుప్పల్ లో ట్రాఫిక్ నియమాల అవగాహన సదస్సును నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి ట్రాఫిక్ ఏసిపి శ్రీ ఎం.వి శ్రీనివాసరావు, ఘట్కేసర్ ట్రాఫిక్ సిఐ శ్రీ పి. పరశురాం, ఉప్పల్ ట్రాఫిక్ సిఐ ఏ సూర్య నాయక్, మరియు పాఠశాల ప్రిన్సిపల్ తనూజ పాల్గొన్నారు. ఇందులో భాగంగా ముఖ్య అతిథి శ్రీనివాస రావు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని వారు వాహనాలను నడపరాదని తెలియజేశారు. దీని వల్ల నడిపిన వారే కాకుండా తల్లిదండ్రులకు కూడా శిక్షార్హులవుతారని తెలియచేశారు. వాహనాలలో కూడా పరిమితికి మించకుండా ప్రయాణికులు ప్రయాణించకూడదని తెలియజేశారు. అవసరమైతే విద్యార్థులు తల్లి దండ్రులను మరియు వాహన డ్రైవర్లను ఈ నిబంధనల గురించి చర్చించమని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి శిక్షలు అమలు అవుతాయని తెలియజేశారు. మత్తు పదార్థాలను సేవించి వాహనాలు నడపడం, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ వాహనాలు నడపడం ఇలాంటి కార్యక్రమాలకు ఒడిగట్టకూడదని తెలియజేశారు. విద్యార్థిని, విద్యార్థులు ఆత్మస్థైర్యంతో జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించుకుంటూ బంగారు భవిష్యత్తులోకి అడుగు పెట్టాలని తెలియచేశారు.బాలికలు కూడా ఆత్మరక్షణ గురించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేశారు. తదనంతరం పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి తనూజ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు ఎవరు కూడా వాహనాలు నడపరాదని తెలియజేశారు. ప్రైవేట్ వాహనాలలో పాఠశాలకు వచ్చే విద్యార్థులందరూ పరిమితికి మించకుండా ఉండాలని తెలియజేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన ఎడల పాఠశాల యాజమాన్యం వారు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.



## ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలి

- **ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలలో సర్వేలు**
- **ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు**

**మహబూబాబాద్, విశాలభారతి:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహబాద్ పట్టణంలోని ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. మధు మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు మెస్ చార్జీలు విడుదల కాకపోవడం వలన విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉంది అన్నారు. దేశంలో అన్ని రకాల వస్తువుల ధరలు పేరుగుతున్న హస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెరగడం లేదు అన్నారు. గత వ్యవహరించి, ఈ ప్రభుత్వం వ్యవహరిస్తే విద్యార్థులు బుద్ధి చేబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుండ్ల రాకేష్, నాయకులు లక్మణ్, జీవణ్, మహేష్,వినయ్ పాల్గొన్నారు.



## గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు

**పినపాక, విశాలభారతి:** ఏల్చిరెడ్డి పల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో వ్యాధి నిరోధక టీకాలు, అదే భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి పోషక ఆహార,వ్యక్తి గత పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యాధికారి దుర్గ భవాని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మొదటి ఆరునెలలు నెలకొకసారి, ఏడు,ఎనిమిది నెలల్లో నెలకు రెండు సార్లు, తొమ్మిదోనెలలో వారానికి ఒకసారి వైద్యపరీక్షలు అవసరమని సొంతముగా మందులు వాడడము, ఎక్సరేలు తీయించుకోవడము చేయడం,ఎత్తు మడమల చెప్పులు వాడకండి అని జాగ్రతలు సూచించారు. గర్భం ధరించిన స్త్రీలు నిత్యం సంతోషంగా ఉండాలి. దీంతో పుట్టబోయే శిశువు కూడా అలాగే ఉంటుంది. ఆరోగ్యమైన శిశువు కొరకు అన్ని కలిసిన పౌష్టికాహారము అనగా ఎక్కువ పాలు, పండ్లు, ఆకుకూరలు, పప్పు, మాంసము, చేపలుమొదటి మూడునెలలు, చివరి నెలలో దూరప్రయాణాలు, కారు స్కూటరు నడపడము, చేయరాదు. రాత్రులు ఎనిమిదిపది గంటలు, పగలు ఒక గంట నిద్ర లేదా విశ్రాంతి తీసుకోవాలన్నారు. నిద్రపోవునపుడు ఒక ప్రక్కకు వీలైతే ఎడమ వైపు తిరిగి పడుకోవాలి అని ఆమె జాగ్రత్తలు సూచించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఏఎన్ఎం ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## కనుల పండుగగా పోచమ్మ బోనాలు

**భీమదేవరపల్లి విశాల భారతి** మండల పరిధిలోని ముల్కనూర్ కొత్తపల్లి గ్రామాల్లో ఆదివారం పోచమ్మ బోనాలను గ్రామస్తులు కనుల పండుగగా నిర్వహించారు. మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఊరేగింపులో డప్పు కళాకారులు పోతురాజుల వేషధారణలతో చేసిన నృత్యాలు పలువురుని విశేషంగా ఆకట్టుకున్నాయి. గ్రామాల్లో పాడి పంటలు, పిల్లలు, ప్రజలు, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారికి మొక్కులతో బోనాలు, తొట్టెలను సమర్పించారు. బోనాల నిర్వహణకు గ్రామస్తులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి రద్దు



**సూర్యాపేట, విశాలభారతి** కృష్ణాష్టమి సందర్భంగా సెలవు రోజు కావడంతో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదు దారులు గమనించి సెప్టెంబర్ 1న జరిగే ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాలి అని సూచించారు.



## ఎదేచ్ఛగా గుడుంబా అమ్మకాలు

**పినపాక, విశాలభారతి:** దుగినేపల్లి గ్రామం కేంద్రంగా చేసుకొని చిన్న కుటుంబాలే లక్ష్యంగా చేసుకొని విచ్చలవిడిగా గుడుంబా తయారు చేస్తున్నట్లు సమాచారం. అక్కడి నుంచి పినపాక, కర్కగూడెం,మంగపేట మండలం, కేంద్రాలుగా అంతటా నిత్యం వందల లీటర్ల గుడుంబాను ప్రైవేటు వాహనాల ద్వారా గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తూ విక్రయాలు జరుగుతున్నాయి.సంతలో ,వస్తువుల విక్రయిన జరిగే విధంగా గుడుంబా అమ్మకాలు జరుగుతున్నాయి. గుడుంబా మాఫియా బరితెగించి పొట్లాల్లో కట్టి పది రూపాయలకి 20 రూపాయలకే యదేచ్ఛంగా గుడుంబా విక్రయాలు జరుపుతున్నారు. ధర తక్కువ కిక్కు ఎక్కువ దీనితో మందుబాబులు గుడుంబాలు మునిగితేలుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక, మండలంలోని అనేక గ్రామాల్లో గుడుంబా యదేచ్ఛగా జరుగుతున్నాయి. గ్రామాలలో గుడుంబా అమ్మకం దారులు గుడుంబా కొనుగోలు చేసి ఎలాంటి జంకు లేకుండానే పగలు, రాత్రి తేడా లేకుండా విక్రయాలు జరుపుతున్నారు. వాటిని ప్లాస్టిక్ కవర్లలో ప్యాకింగ్ చేసి బుడగలు అని పేరు పెట్టి రూ. 10 రూ.20రూ. 30 రూ.40 రూ.50 చొప్పున మందుబాబులకు విక్రయిస్తున్నారు. వివిధ రసాయనాలతో కుటుంబాన్ని తయారు చేయడం మూలంగా మందుబాబులకి కిక్ బాగా ఎక్కుతుందని అది కూడా కేవలం రూ. 40,రూ.50 కి అని వారు బహిరంగంగానే చెప్తున్నారు. అసలు గుడుంబా ఎక్కడి నుంచి వస్తుంది. మండలంలోని అన్ని పల్లెల్లో పోలీసుల వారి హెచ్చరికలతో గత పది సంవత్సరాల నుంచి సారాయి కాచే బట్టీలు మూతపడ్డాయి. నేటికీ అదే పరిస్థితి కొనసాగుతుంది. కానీ గ్రామాలకు గుడుంబా ఎవరు సప్లై చేస్తున్నారు? వారిని పట్టుకోవడంలో ఎక్సైజ్ శాఖ ఎందుకు విఫలమవుతుందని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## సంఘ సభ్యుల పిల్లలకు నగదు ప్రోత్సాహకాలు

- **2008 లో ప్రారంభమై, నేటివరకు కోటికి పైగా పంపిణీ**

**భీమదేవరపల్లి, విశాల భారతి** మండలంలోని ముల్కనూర్ సహకార సొసైటీ సంఘ సభ్యుల పిల్లలు సాంకేతిక విద్య కోర్సులు చదువుతున్న వారికి నగదు ప్రోత్సాహక బహుమతులు ఆదివారం సంఘ అధ్యక్షుడు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి సంఘం ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అందించారు. మెడిసిన్, డెంటల్ ,ఫార్మాడి మొదటి సంవత్సరానికి రూ.20వేల చొప్పున ఇంజనీరింగ్, బీఫార్మసీ, బిఎస్సి అగ్రికల్చర్, హార్టికల్చర్ నర్సింగ్, రూ.15 వేల చొప్పున నగదు ప్రోత్సాహకాలు అందించినట్లు తెలిపారు. ప్రోత్సాహక బహుమతుల పంపిణీ 2008లో ప్రారంభించారు. నాటి నుండి నేటివరకు 1218 మంది విద్యార్థులకు కోటికి పైగా ప్రోత్సాహకాలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మేనేజర్ రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు కదారి ఆదం, సంఘ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

- **రూ. 28 వేలు విలువగల చెక్కును అందించిన మాజీ సర్పంచ్ జంగయ్య**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి** యాచారం మండలంలోని గడ్డ మల్లయ్య గూడ గ్రామంలోని లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గడ్డ మల్లయ్య గూడ మాజీ సర్పంచ్ అచ్చన జంగయ్య అందజేశారు. యాచారం మండలంలోని గడ్డ మల్లయ్య గూడ గ్రామానికి చెందిన యార జంగమ్మ కు రూ. 48 వేలు విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందన్నారు. ఆరోగ్యం పట్ల ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ యార వెంకటేష్ , అచ్చన దానయ్య , గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఉస్మానియా భూములను పరిరక్షించండి

- **క్రైస్తవ జన సమితి అధ్యక్షుడు ప్రేమ్ కుమార్**
- **హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కు లేఖ**

**హైదరాబాద్, విశాలభారతి:**ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ భూములను కబ్జా కోరల నుంచి పరిరక్షించాలని క్రైస్తవ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాసరం ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కు లేఖ రాశారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ గతంలో 1600 ఎకరాల్లో విస్తరించి ఉండేదని, కానీ క్రమేణా వర్సిటీ భూములు ఆక్రమణలకు గురయ్యాయని లేఖలో పేర్కొన్నారు. వర్సిటీ చుట్టుపక్కన గల డీడీ కాలనీ, హబ్సిగూడ, తార్నాక, మాణికేశ్వర్ నగర్ కు చెందిన కొందరు వ్యక్తులు యూనివర్సిటీ భూములను అక్రమంగా కబ్జా చేసి ఇండ్లు నిర్మించుకున్నారని అన్నారు. ముఖ్యంగా హబ్సిగూడలో ఓయూ భూములను కబ్జా చేసి పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. వర్సిటీ భూముల ఆక్రమణల వల్ల వందేళ్ల యూనివర్సిటీ వారసత్వ సంపద ప్రమాదంలో పడిందని, విద్యా ప్రమాణాలు కుంటుపడ్డాయని అన్నారు. హైదరాబాద్ నగరానికి తలమాణికంగా ఉన్న ఓయూ భూములు కబ్జాకు గురవ్వడం అందరిని ఆందోళనకు గురి చేస్తోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆక్రమణలకు గురైన వర్సిటీ భూములను కబ్జాదారుల నుంచి కాపాడి రాబోయే తరాలకు బంగారు భవిష్యత్తు కలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వర్సిటీ భూములను పరిరక్షించడంలో హైడ్రా తగు చర్యలు తీసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు



## బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత బీపీ మండలకు దక్కుతుంది

- **ఘనంగా బీపీ మండల్ జయంతి**

**భీమదేవరపల్లి, విశాల భారతి** బీసీలకు రిజర్వేషన్లు కల్పించి సమాజంలోతల ఎత్తుకునేలా చేసిన ఘనత బీపీ మండలకు దక్కుతుందన్నారు. ఆదివారం బీపీ మండల్ జయంతిని మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో డా. తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ పితామహుడు బిపి మండల్ అని కొనియాడారు. నేడు బీసీలకు27 శాతం రిజర్వేషన్ రావడం ఆయన పుణ్యమే అన్నారు. బీపీ మండల్ జమిందార్ కుటుంబానికి చెందిన వ్యక్తి అయిన విద్యార్థి దశ నుంచి మైనారిటీలపై జరిగిన దాడులు అత్యాచారాలకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వంగ రవీందర్, దేగల సారయ్య,కొలూగూరి రాజు, ఆదరి రవీందర్ ఉష కోయిల ప్రకాష్, సదానందం, వెంకటస్వామి, బిక్షపతి, సుధాకర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీలక్ష్మి నగర్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

- **అధ్యక్షులుగా ఆసర్ల బీరప్ప, ప్రధాన కార్యదర్శిగా ఎస్.మల్లయ్య**
- **నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించిన కొత్త కిషోర్ గౌడ్**



**బోడుప్పల్,విశాలభారతి:**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీ లక్ష్మి నగర్ కాలనీ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అధ్యక్షులుగా ఆసర్ల బీరప్ప, ప్రధాన కార్యదర్శిగా ఎస్.మల్లయ్య ఉపాధ్యక్షులుగా 1.ఈ.నర్సింహా 2. జి. బీరయ్య కోశాధికారి ఎన్. మల్లేష్,సంయుక్త కార్యదర్శులుగా 1.బి. నరేష్, 2.ఎమ్. సురేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు ఆసర్ల బీరప్ప మాట్లాడుతూ.అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కాలనీ సబ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా బోడుప్పల్ నగర డిప్యూటీ మేయర్,స్థానిక కార్పోరేటర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ గారు విచ్చేసి కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. లక్ష్మి నగర్ కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.అనంతరం కాలనీ అధ్యక్షులు మాట్లాడుతూ.శ్రీలక్ష్మి నగర కాలనీని ఆదర్శవంతగా ఉండేలా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. ప్రజాప్రతినిధులు,కాలనీ వాసులను అధికారులను సమన్వయం పరుచుకుంటూ కాలనీ అభివృద్ధి చేసుకుంటామని తెలిపారు.